
ప్రజాశక్తి

ఆదివారం 23 జూన్ 2024 8 పేజీలు






తిరుపతి చిత్తూరు



'ఏడు' రోజులుగా.. 'ఏడు'కొండల చెంత..!

'సప్త' స్వరాల 'ఝరి'




ప్రజాశక్తి-తిరుపతి సిటి

'సప్త' స్వరాల ఝరితో ఏడుకొండలు పులకించాయి.. ఏడు పగళ్లు, ఏడు రాత్రులూ ఏకధాటిన ఏడు రోజుల పాటు కళామతల్లి పునీతురాలయ్యింది.. సప్తగిరి సంగీత సప్తాహం కార్యక్రమం 'పాస్' మనోవికాస్, మానసిక దివ్యాంగుల ప్రత్యేక ఆశ్రమ పాఠశాల, టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు గడించిన కళామ సరస్వతులు ఏడు రోజుల పాటు కళాజాతరను నిర్వహించారు. తిరుపతి యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రం ఆడిటోరియం అందుకు వేదికగా నిలిచింది. ఏడు రాత్రులు ఏడు పగళ్లు, 168 గంటలు, 10080 నిమిషాల పాటు 600 మందిపైగా కళాకారులచే సప్తగిరి సంగీత సప్తాహం ఏర్పాటు చేశారు. ఈ నెల 16వ తేది ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఈ నిరంతర సంగీత కార్యక్రమం 23వ తేది ఉదయం 9 గంటలకు ముగియనుంది. ఒక్కో రోజు ఒక్కో విధమైన సంగీత కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 16న శాస్త్రీయ సంగీత కచేరీలు, 17న సంప్రదాయ నామ సంకీర్తనలు, 18న హరికథ గానాలు, 19న పురందరదాసాది కన్నడ వాగ్గేయకారులు కీర్తనల గానం, 20న భద్రాచల రామదాసు, అపురూప వాగ్గేయకారుల కీర్తనలు, కృతుల గానం, 21న అన్నమాచార్య సంకీర్తనల విబావరిలు, 22న అన్నమాచార్య భక్తి స్వర తరంగాంతరంగాలు, 23న ఉదయం మహామంగళహారతితో ముగియనుంది. ఏడు రోజులు పాటు నిరంతరంగా సాగే ఈ సంగీత ప్రక్రియను వీక్షించేందుకు విజయవాడ, గుంటూరు, విశాఖపట్టణం వంటి సుదూర ప్రాంతాల నుంచి వీక్షకులు వచ్చి తిలకించారు. సంగీత కార్యక్రమాల్లో పాల్గొనే కళాకారులకు, వీక్షించే ప్రేక్షకులకు సైతం ప్రతి రోజూ ఉచిత ఆహారం, వసతి సౌకర్యాలు కల్పించారు. శ్రీవేంకటేశ్వరస్వామి పాదాల చెంత తిరుపతిలో కళాకారులతో ఇలాంటి నిరంతర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల అటు కళాకారులు, ఇటు కళాప్రియులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అవి వారి మాటల్లోనే.....

తరువాయి.. 2 లో

నేటితో 'సప్తగిరి సంగీత సప్తాహం' ముగింపు


ప్రభుత్వం, టిటిడి చొరవ చూపాలి : కెవి బ్రహ్మానందం, రాష్ట్రపతి అవార్డు గ్రహీత



ఇలాంటి వ్యయప్రయాసలతో కూడిన కార్యక్రమాలు నిర్వహించాలంటే ప్రయివేట్ వ్యక్తులకు చాలా కష్టం. కళాకారులను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరం. రాష్ట్ర ప్రభుత్వం, టిటిడి వంటి సంస్థలు దీనికి పూనుకోవాలి. కనీసం సహాయ సహకారాలైన అందించాలి. నా వయస్సు 81 సంవత్సరాలు. 9వ ఏట నుంచే సంగీత కార్యక్రమాలు చేస్తున్నాను. 1965లోనే రాష్ట్రపతి చేతుల మీదుగా, సినీ గాయకుడు ఎస్‌పి బాల సుబ్రమణ్యంతో పాటు అవార్డును అందుకున్నాను. ఇన్ని సంవత్సరాల అనుభవంలో ఇలాంటి కార్యక్రమాలు ఎవ్వరు చేయలేదు. ఇందుకు సాహసించిన మురళీకృష్ణకు కృతజ్ఞతలు.

ఎక్కువ మందికి అవకాశం

పున్నమరాజు మురళీకృష్ణ, మృదంగ విధ్వాంసులు



ఎంతో వ్యయప్రయాసలకోర్చి ఏడు రోజుల పాటు రాత్రనక, పగలనక నిరంతర సంగీత కార్యక్రమాలు నిర్వహించింది ఎక్కువ మంది కళాకారులకు అవకాశం ఇచ్చేందుకే. గతంలో ఒకటి, రెండు రోజుల్లో అఖండ సంగీత కార్యక్రమం నిర్వహించేవాళ్లం. దీనివల్ల 300 మంది కళాకారుల్లో కేవలం 24, 25 మందికే మాత్రమే అవకాశం వచ్చేది. మిగిలిన కళాకారులు తమకూ అవకాశం ఇవ్వాలని కోరేవారు. వారి ప్రోద్భలంతో ఏడు రోజుల నిరంతర కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను.

తిరుమల చేరుకున్న హోంమంత్రి అనిత

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

శ్రీవారి దర్శనార్థం రాష్ట్ర హోంమంత్రి అనిత శనివారం సాయంత్రం తిరుమల చేరుకున్నారు. గన్నవరం విమానాశ్రయం నుంచి రేణిగుంటకు సాయంత్రం 5 గంటలకు చేరుకున్న ఆమెకు అధికారులు, ఎన్డీఎ కూటమి నాయకులు స్వాగతం పలికారు. అక్కడనుంచి రోడ్డు మార్గాన సాయంత్రం 6.30 గంటలకు తిరుమలకు చేరుకున్నారు. రాత్రికి తిరుమలలోని గాయత్రి నిలయంలో బస చేసి, ఆదివారం వేకువజామున శ్రీవారిని దర్శించుకోనున్నారు.



హోంమంత్రి అనితకు వినతి

నకిలీ ట్రేడింగ్‌పై చర్యలు తీసుకోవాలి : టిఎన్ఎస్ఎఫ్

బెట్టింగ్, నకిలీ ట్రేడింగ్ అప్లికేషన్లపై కఠిన చర్యలు తీసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ కోరారు. ఈ మేరకు రేణిగుంట ఎయిర్‌పోర్టుకు విచ్చేసిన హోంమంత్రి వంగలపూడి అనితను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ యాప్స్ వల్ల నిరుద్యోగులు మోసపోతున్నారన్నారు. సులభమార్గంలో డబ్బు సంపాదించుకోవచ్చని మభ్యపెడుతూ లక్షలాది రూపాయలు పెట్టుబడి రూపంలో డిపాజిట్ చేయించుకుంటున్నారని తెలిపారు. బోగస్ యాప్‌లపై చర్యలు తీసుకోవాలని కోరారు.

హోం మంత్రి కాన్వాయ్‌లో అపశృతి

తిరుమల శ్రీవారి దర్శనార్థం శనివారం తిరుపతికి వచ్చిన రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత కాన్వాయ్‌లో అపస్తతి చోటుచేసుకుంది. రేణిగుంట విమానాశ్రయం నుండి అలిపిరి వద్దకు చేరుకున్న ఆమెకు తిరుపతి నగర బిజెపి నాయకులు ప్రభాకర్ నాయుడు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అదే సమయంలో మంత్రి కాన్వాయ్‌లో వస్తున్న ఓ వాహనం, అతనిని ఢీకొనడంతో అతని కాలు ఫ్రాక్చర్ అయ్యింది. వెంటనే ఆ పార్టీ నాయకులు అతనిని రుయా ఆస్పత్రికి తరలించి, చికిత్స అందజేస్తున్నారు.

టిటిడి డిప్యూటీ ఈఈ అరెస్టు కేసులో... వెంకట శివారెడ్డి మృతి

ప్రజాశక్తి - తిరుమల

టిటిడి డిప్యూటీ ఈఈ అరెస్టు కేసులో, బెంగుళూరులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకట శివారెడ్డి శనివారం సాయంత్రం మృతిచెందాడు. హత్యాయత్నం కేసులో టిటిడి డిప్యూటీ ఈఈ శ్రీలక్ష్మి అరెస్టు అయ్యారు. ఆమెతో పాటు భర్త గిరీష్ చంద్రారెడ్డి, మరో ఇద్దరినీ అలిపిరి పోలీసులు ఇప్పటికే అరెస్టు చేశారు. సిసి కెమెరా ఆధారంగా నిందితులను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.

మే నెల 25న తిరుపతి ఎన్జీవో కాలనీలో వెంకట శివారెడ్డిపై హత్యాయత్నం జరిగింది. ప్రాణాపాయ స్థితిలో శివారెడ్డి ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అపార్టుమెంట్ ముందే బైక్‌తో శివారెడ్డిని అడ్డగించి ఇద్దరు వ్యక్తులు దాడి చేశారు. మొద్దు కత్తితో తలపై నరకడంతో శివారెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. శివారెడ్డి, శ్రీలక్ష్మిలు ఎదురెదురు ప్లాట్లలో నివాసం ఉంటున్నారు. గతంలో అనేకమార్లు శివారెడ్డితో శ్రీలక్ష్మి దంపతులు గొడవకు దిగారు. ఈ కేసులో గాయపడిన వెంకట శివారెడ్డి చికిత్స పొందుతూ మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బెంగుళూరులోని ఓ ఆస్పత్రిలో నెలరోజులుగా శివారెడ్డి మృత్యువుతో పోరాడి శనివారం సాయంత్రం మృతిచెందాడు. ఈ కేసులో అరెస్టయ్యి టిటిడి డిప్యూటీ ఈఈ శ్రీలక్ష్మి, ఆమె భర్త గిరీష్ చంద్రారెడ్డి, మరో ఇద్దరు నిందితులు జైల్లో ఉన్నారు. హత్య కేసుగా కేసు దర్యాప్తు కొనసాగనుంది.

25న చంద్రబాబు కుప్పంకు రాక

పర్యటనను విజయవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

ఈనెల 25, 26 తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కుప్పం పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ ఎస్.షన్మోహన్ అధికారులను ఆదేశించారు. చిత్తూరు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో చంద్రబాబు పర్యటన ఏర్పాట్లపై ఎస్‌పి మణికంఠ చందోలుతో కలిసి సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఒ పుల్లయ్య, డ్వామా పీడీ ఎన్.రాజశేఖర్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ చంద్రబాబు పర్యటన ఈనెల 25, 26 తేదీల్లో రెండు రోజుల పాటు కుప్పంలో ఉంటుందని, శాఖల వారీగా కేటాయించిన విధులను అధికారులు సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ఈనెల 25న కుప్పం పిఇఎస్ మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ ద్వారా కుప్పానికి చేరుకుంటారు. హంద్రీనీవా కాల్వను పరిశీలిస్తారు. అనంతరం బహిరంగసభలో పాల్గొంటారు. అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. రెండు రోజు ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారు. తిరిగి అమరావతికి బయల్దేరి వెళతారు. సిఎం పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఆర్ అండ్ బి అధికారులు బారికేడ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. రూట్‌మ్యాప్ పక్కాగా సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు స్నాక్స్, వాటర్ ప్యాకెట్లు, మజ్జిగ సిద్ధంగా ఉంచి పంపిణీ చేయాలన్నారు. జిల్లాకు సంబంధించి శాఖలవారీగా ప్రగతి నివేదికలను సిద్ధం చేయాలని సిపిఒను ఆదేశించారు.



చంద్రబాబు పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

'సప్త' స్వరాల 'ఝరి'



ప్రతిరోజూ వినూత్నం : ఇ.మునికన్నయ్య, అన్నమాచార్య ప్రాజెక్టు

సప్తగిరి సంగీత సప్తాహం వినూత్నమైన కార్యక్రమం. నేను 30 సంవత్సరాలకు పైగా సంగీత కార్యక్రమాల్లో పాల్గొంటున్నాను. రాయలసీమలోనే ఏకైక ఆలిండియా రేడియో ఏ గ్రేడ్ ఆరిస్టుగా గుర్తింపు పొందాను. గతంలో ఒకటి, రెండు రోజులు పాటు అఖండ సంగీత కార్యక్రమాలు జరిగేవి. ఏడు రోజుల పాటు నిరంతరంగా రేయింబవళ్లు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరం.



అపూర్వం : కె.బాలాజీ, గాత్ర కళాకారులు

ఏడు రోజుల పాటు నిరంతరంగా విబిన్నమైన సంగీత కార్యక్రమాలను ఏర్పాటు చేయడం అపూర్వం. తిరుపతితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా, ఇతర రాష్ట్రాల్లో నుంచి కూడా (విజయవాడ, శ్రీకాకుళం, బెంగుళూరు, హైదరాబాదు) కళాకారులు ఇందులో పాలుపంచుకోవడం శుభపరిణామం.

ఏడు రోజులుగా ఇక్కడే ఉంటున్నాం : ఎస్‌పి ఆదిసుందరి, ప్రేక్షకురాలు, విజయవాడ



పున్నమరాజు మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఏడు రోజుల పాటు నిరంతరంగా సంగీత కార్యక్రమాలు తిరుపతిలో జరుగుతాయని మాకు పరిచయస్తులైన కళాకారుల నుంచి తెలుసుకున్నాం. విజయవాడ నుంచి సుమారు 20 మంది కలిసి ఈ నెల 15వ తేది సాయంత్రమే తిరుపతిలోని వేమన విజ్ఞాన కేంద్రానికి చేరుకున్నాం. అత్యవసర పనులపై ఒకరిద్దరు రెండు రోజులు క్రితం విజయవాడకు వెళ్లినా, మిగిలిన వారందరు ఇక్కడే ఉంటు కార్యక్రమాలు చూస్తున్నాం. అన్ని కార్యక్రమాలు చాలా బాగా ఆకట్టుకుంటున్నాయి.

ఉపాధి కూలి రూ.300 ఇవ్వాలి : పీడీ

ప్రజాశక్తి - శ్రీకాళహస్తి రూరల్

ఉపాధి హామీ పనిచేసే వారికి రోజుకు 300 రూపాయలు తగ్గకుండా కూలి వచ్చే విధంగా పని కల్పించాలని పీడీ శ్రీనివాస ప్రసాద్ అన్నారు. మండలంలోని గుంటకిందపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న డిఓపి పనులను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పని కావాలని అడిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలని తెలిపారు. అలాగే కూలీలకు కొలతలపై అవగాహన కల్పించారు. కూలీలు పనిచేసే ప్రదేశంలో టెంట్లు, త్రాగునీరు సదుపాయాలు చేకూర్చాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండలం ఏపీవో దినేష్ కుమార్, సహాయ సంచాలకులు ప్రేమ్ కుమార్, డి.డబ్ల్యూ.ఎం.ఏ అధికారి చంద్రశేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం : ఎంఇఓ

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

పట్నూలు వీధిలోని నగరపాలక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కే. బాలాజీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం , విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యంగా పని చేస్తామన్నారు. నిరంతరం పాఠశాలలు పర్యవేక్షిస్తూ విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు పెంపుకు కషి చేసే విధంగా ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు ఇస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న విద్యా సామాగ్రి, పోషక విలువలు కలిగిన కోడిగుడ్డు, చిక్కి, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాల గురించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. మునికష్ణ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఒత్తిడి లేని విద్య, స్నేహపూరిత వాతావరణం, మానసిక, శారీరక ఉల్లాసానికి అవసరమైన క్రీడలు విద్యార్థుల సర్వతో ముఖాభివద్ధికి తోడ్పాటు అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జయంతి, హేమ మాధురి ,కష్ణవేణి పాల్గొన్నారు.



ఘనంగా ఒలంపిక్ డే ప్రదర్శన

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఒలంపిక్ డే సందర్భంగా తిరుపతి శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద నుండి తిరుపతి ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ప్రదర్శన ప్రారంభించారు .తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్, డిఎస్డివో సయ్యద్ సాహెబ్ జెండాని ఊపి ప్రదర్శన ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా తిరుపతి మున్సిపల్ హెల్త్ ఆఫీసర్, డివైఇ ఓ విచ్చేసి జ్యోతిని వెలిగించి ప్రదర్శనగా బాలాజీ కాలనీ మీదుగా టౌన్ క్లబ్, క్యాంపస్ స్కూల్ మీదుగా తిరిగి స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్ద ముగిసింది. వందలాది మంది క్రీడాకారులు, క్రీడాభిమానులు, క్రీడా సంఘాల నాయకులు, పాల్గొని ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీధర్, సాయి కుమార్, డివైఈవో బాలాజీ, ఎంవీఎస్ మణి, శివ ప్రసాద్, ప్రసన్న కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

1200 మెట్రిక్ టన్నులు ఇసుక సీజ్

ప్రజాశక్తి- వెంకటగిరి రూరల్

తిరుపతి జిల్లా కలెక్టర్ ధ్యాన్‌చంద్ హెచ్ ఎం ఆదేశాల మేరకు 1200 మెట్రిక్ టన్నులు ఇసుకను, ఒక హిటాచిని శనివారం సీజ్ చేశారు. గత ప్రభుత్వం వెంకటగిరి మండలంలోని మొగలగుంట గ్రామపంచాయతీ పరిధిలో ఇసుక డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ పక్కా గహాలకు , జగనన్న లేఔట్ల నిర్మాణాలకు యథేచ్ఛగా అమ్ముకునేది. 2024 ఎన్నికల్లో ప్రభుత్వాలు మారడంతో అక్కడ యార్డ్ లో ఉన్న ఇసుకను తరలించవద్దని తెదేపా ప్రభుత్వం హెచ్చరించినా, యథేచ్ఛగా బ్లాక్ లో అమ్మకాలు జరగడంతో సబ్ అధికారులు, రెవెన్యూ అధికారులు యార్డు ను వెంకటగిరి సీఐ సంగమేశ్వర రావు, సబ్ సీఐ వినయ్ కుమార్ పరిశీలించి ఇసుకను తరలించకుండా తన సిబ్బందిని కాపలా ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఆదేశాలను బేఖాతర్ చేసిన ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, సివిల్ పోలీసులు నాగరాజు, సబ్ కానిస్టేబుల్ పుట్టయ్య తదితరులు ఉన్నారు.







టిడిపి నాయకుడికి పరామర్శ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రూరల్ మండలం తడుకు గ్రామపంచాయతీ టీ.ఆర్.కండ్రిగ కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్త ఎం.ఎస్.ఎం.రవి అనారోగ్యం బారిన పడటంతో చికిత్స పొంది ఆయన గృహంలో ఉన్నారు. ఆయనను శనివారం పుత్తూరు మాజీ ఎంపీపీ, చిత్తూరు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు గంజి మాధవయ్య పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. ఆయన వెంట తడుకు సర్పంచ్ బొబ్బిలి యాదవ్, పుత్తూరు రూరల్ మాజీ అధ్యక్షుడు కరుణా యాదవ్, మాజీ ఎంపీటీసీ ఆదిమందడి, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల బడిబాట

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలం ముసలిపేడు సచివాలయం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలయంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం బడిబాట నిర్వహించారు. మూడు సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు ఆహ్వానించామనీ, ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను ఎంపీపీ స్కూల్లో జాయిన్ చేయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ భారతి , అంగన్వాడి కార్యకర్తలు భాగ్యలక్ష్మి, జయప్రద, అంతమ్మ, ఎంపీపీ స్కూల్ సిబ్బంది, టీచర్లు పాల్గొన్నారు.

పిల్లలకు పాఠ్యపుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: ఏర్పేడు మండలంలోని పాపానాయుడు పేట ఎంపీపీ స్కూల్లో పిల్లలకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. సీఎం చంద్రన్న సారథ్యంలో రాష్ట్రం మొత్తం స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేస్తున్నామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్టప్ప మొదలై, రవికుమార్, అర్జున్ బాబు, జాఫర్, ఉమా మురుగన్, కృష్ణయ్య, ఎర్రబ్బ, విజయ్, కుమార్, శ్రీను,ఢిల్లీ కుమార్, రోశయ్య, లోక, బెల్లబ్బ, ఏలుమలై, జి మురుగ పాల్గొన్నారు.

జనరల్ ఎన్నికలకు కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని సంఘంకు ఎన్నికలు నిర్వహించేందుకు జనరల్ బాడీ సభ్యులందరూ ప్రత్యేకమైన ఎన్నికల కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహాయ ఎన్నికల అధికారులుగా వై.లోకనాథం, కే.చక్రపాణి లను నియమించినట్లు చీఫ్ రిటర్నింగ్ ఆఫీసర్ ఎస్ మహమ్మద్ షఫీ పేర్కొన్నారు. బోధనేతర సంఘం సభ్యులందరూ ఈ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు సహాయ సహకారాలు అందించాలని సూచించారు.

టీబీఐ ఇంక్యూబేటర్‌కు రూ.25 లక్షలు మంజూరు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం టెక్నాలజీ బిజినెస్ ఇంక్యూబేటర్ స్టార్ట్ ఆఫ్ ఇండియా సీడ్స్ ఫండ్ స్కీం ద్వారా ఫీచర్బిక్ ల్యాబ్ ఆన్ వీల్స్ ని అభివృద్ధి చేయడానికి టిబిఐలోని ఇంకుబేటర్ హైదరాబాద్ ఆధారిత లిమిటెడ్ వర్సిటీకి 25 లక్షలు ఇచ్చారని విసి ఆచార్య భారతి పేర్కొన్నారు. ఇందులో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 11వ తేదీన ఫ్లో బస్సుని ప్రారంభించారన్నారు. వెయిట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు సీఈవో మధులాష్ బాబు, సిటిఓ పవన్ కుమార్‌లు ఈ కార్యక్రమంలో ఆర్థిక సహాయ సహకారాలు అందించారన్నారు. మహిళా వర్సిటీ టిబిఐ ఇంక్యుబేటర్ కు 25 లక్షల నిధులను ప్రకటించడం పట్ల ఉప కులపతి ఆచార్య డి.భారతి, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. రజిని, టీబీఐ ఇంకుబేటర్ ఇంచార్జ్ ఆచార్య జ్యోతి లు కృతజ్ఞతలు తెలిపారు.



ప్రజాశక్తి 3
బుధవారం 23 జూన్ 2024

కుంగిన కల్వర్టు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధిలోని గూడూరు– విందూరు మార్గంలో వేములపాలెం వద్ద కల్వర్టు శనివారం కుంగిపోయింది. కల్వర్టు కింద ఉన్న పైపు లైన్లు పగిలి పోవడంతో ఒక్కసారిగా కల్వర్టు కుంగి పోయింది. దీంతో వాహన రాక పోకలు స్తంభించాయి. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి నష్టం వాటిల్లలేదు. ఈ విషయం తెలుసుకున్న ఆర్ అండ్ బి ఏఈ మల్లికార్జున్ సంఘటనా స్థలానికి చేరుకొని కల్వర్టును పరిశీలించారు. అనంతరం తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టి వాహన రాకపోకలను పునరుద్ధరించారు. త్వరలోనే నూతన కల్వర్టు ను చేపడతామని పేర్కొన్నారు.

వాహన రాక పోకలు పునరుద్ధరణ



కూలిన కల్వర్టును పరిశీలిస్తున్న అధికారులు

దారి దోపిడీ దొంగల అరెస్ట్

ప్రజాశక్తి- రేణిగుంట : రోడ్లు మీద కాపు కాచి దారి దోపిడీలు పాల్పడుతున్న దొంగలను రేణిగుంట పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి అరెస్ట్ చేశారు. శనివారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో జరిగిన మీడియా సమావేశంలో డిఎస్పి భవ్య కిషోర్ వివరాలు వెల్లడించారు. ఎస్పీ ఆదేశాల మేరకు రేణిగుంట డిఎస్పి భవ్య కిషోర్ ఆధ్వర్యంలో సీఐ మల్లికార్జున సిబ్బందితో చాకచక్యంగా ముగ్గురు దొంగలను అదుపులో తీసుకున్నారు. అంజి, అజిత్,భాస్కర్ ధనుష్ అను నిందితులు ఈనెల 17వ తేదీన వీరి ముగ్గురు రాత్రి సమయంలో ఎస్టేట్ వద్ద వస్తున్న ఒక వ్యక్తి పై దాడి చేసి గాయపరిచారు. సిసి ఫుటేజ్ ఆధారంగా నిందితులను రేణిగుంట పట్టణ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వీరి వద్ద నుండి ఒక మోటార్ సైకిల్ ను సెల్ ఫోన్ స్వాధీనపరచుకున్నారు. వీరు తిరుపతి జిల్లా అవిలాల తిరుపతి పట్టణం కి చెందిన వారిగా గుర్తించారు. దొంగలను చాకచక్యంగా పట్టుకున్నందుకు రేణిగుంట పట్టణ పోలీసులను ఎస్పీ అభినందించారు. నిందితులను రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు.



ధనంజయులును పరామర్శిస్తున్న మురళినాయుడు

ధనంజయులు సేవలు ఎంతో అవసరం: టిడిపి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: మాజీ ఎంపీటీసీ ధనంజయులు పార్టీకి ఎంతో అవసరమని తొట్టంబేడు మండల టిడిపి అధ్యక్షులు గాలి మురళి నాయుడు అన్నారు. కనపర్తి ధనుంజయులు తలలో రక్తనాళాలు దెబ్బ తినడంతో ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ధనంజయులును గాలి మురళి నాయుడు శనివారం పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గురునాథం, అశోక్ చందు, మధు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఐటీఐ కళాశాలలో క్యాంపస్ ఎంపికలు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని ఐటిఐ కళాశాలలో ఈనెల 24న ఐటిఐ కళాశాలలో క్యాంపస్ ఎంపికలు జరుగుతాయని గూడూరు ఐటిఐ కలశాల అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర రావు శనివారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి , శిక్షణ శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు సోమవారం గూడూరు ఐటిఐ కలశాల ప్రాంగణంలో క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తామన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐలలో వివిధ కోర్సులలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు, రెండవ సంవత్సరం పరీక్షలకు ఇప్పుడు హాజరయ్యే విద్యార్థులు ఇందుకు అర్హులు అని పేర్కొన్నారు. వారు తగిన ధృవపత్రాలతో ఐటిఐ ఎస్.ఎస్.సి సర్టిఫికెట్స్ తో) గూడూరు ప్రభుత్వ ఐటిఐ కలశాలలో హాజరు కావాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



ఎమ్మెల్యే థామస్‌ని కలిసిన పొన్న యుగంధర్

ప్రజాశక్తి -వెదురుకుప్పం: గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వి ఎం థామస్‌ను జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పొన్న యుగంధర్ శనివారం కలిశారు. అసంబ్లీలో ప్రమాణ స్వీకారం అనంతరం, విజయవాడలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజ కవర్గ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కార్వేటినగరం మండల కార్యదర్శి అన్నామలై, జనసేన సీనియర్ నాయ కులు శేఖర్ ఉన్నారు.

మొక్కులు తీర్చుకున్న జనసేన నాయకులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పవన్ కళ్యాణ్ గెలుపుతో జనసేన జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి కటికం నాగార్జున శనివారం మొక్కులు తీర్చుకున్నారు. అసెంబ్లీ గేట్ కూడా తాకనివ్వం అని చెప్పిన ప్రతి ఒక్కరినీ ఓడించి పవన్ కళ్యాణ్ అసెంబ్లీ లోకి వెళ్లిన సందర్భంగా తమిళనాడు రాష్టం తిరువన్నామలై గిరి ప్రదక్షిణకి జనసేన జెండాతో వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దిలీప్, మోనీష్, గణపతి పాల్గొన్నారు.

దుగరాజపట్నం ఓడరేవు పనులు చేపట్టాలి: మాజీ ఎంపీ



నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : విభజన చట్టంలో ఉన్న దుగరాజ పట్టణం ఓడరేవు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కాంగ్రెస్ నాయకులు, తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్ డిమాండ్ చేశారు. గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద మాజీ ఎంపీ చింతా మోహన్ ఆధ్వర్యంలో శనివారం నిరసన చేపట్టారు. మాజీ ఎంపీ మాట్లాడుతూ గూడూరు పట్టణంలో గత 40 సంవత్సరాలుగా ఎలాంటి అభివృద్ధి లేదని ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే విభజన చట్టంలో ఉన్న దుగరాజ పట్టణం ఓడరేవు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఓడరేవు నిర్మాణం జరిగితే వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు వస్తా యని పట్టణం మహా నగరంగా అభివృద్ధి చెందు తుందని పేర్కొన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పోలవరం డ్యాంకు ప్రాధాన్యత ఇస్తున్నారని, దుగరాజ పట్టణ ఓడరేవు నిర్మాణానికీ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ నిరసనలో కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ రావు నాగభూషణం , దయాకర్ పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలకు అవగాహన

ప్రజాశక్తి - తడ: మండలంలో శనివారం నిర్వహించిన 'నేను బడికి పోతా' కార్యక్రమంలో బడిఈడు పిల్లలకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం బడి ఈడు పిల్లలందరూ బడిలో వుండాలని ఎంఈవో తెలిపారన్నారు. పిల్లలు పనిలో కాదు బడిలో వుండాలనే నినాదంతో తడ వీధులలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామచంద్రా రెడ్డి, ఐ ఈ ఆర్ టి కో ఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి,పి ఏ యల్ ల్యాబ్ కో ఆర్డినేటర్ రుక్మంగాధ రావు, మండల విద్యాశాఖాధికారి మల్లికార్జున రావు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతి డెస్క్: సమగ్ర శిక్ష తిరుపతి అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శివ శంకర్ ఏర్పేడు మండలం చిందేపల్లి ఎస్టీ కాలనీలో శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన కార్యక్రమం 'నేను బడికి పోతా' ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు వెళ్లకుండా బడికి మానేసిన విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి వారిని సమీప ఉన్నత పాఠశాలలో చేర్పించేటట్లు వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలిపారు. చిందేపల్లి గ్రామంలోని ఎంపీపీ ఎస్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో, ఉపాధ్యాయులతో కలిసి నేను బడికి పోతా కార్యక్రమ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల విద్యాశాఖ అధికారి ప్రేమలత, టిఆర్ఎంటిలు మురళి, గురు ప్రసాద్, వెంకట ముని, ఉపాధ్యాయులు శంకరయ్య, గురవారెడ్డి, దేవరాజులు విద్యార్థులు పాల్గొన్నారు.

డయేరియా రాకుండా జాగ్రత్తలు పాటించాలి: కమిషనర్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : సీజన్ వ్యాధుల్లో డయేరియా వంటి వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ కే ఎల్ ఎం ఎన్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస గౌడ గోవింద పాళ్యం అంగన్‌వాడీ కార్యకర్తలకు శనివారం అవగాహన కల్పించారు. గోవింద పాళ్యం పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు డయేరియా, సీజనల్ వ్యాధుల పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పాల్గొన్న మండల అధికారి రమేష్, సిడిపిఓగా పద్మజ మాట్లాడుతూ డయేరియా రాకుండా నివారించవలసిన మార్గాల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ముఖ్యంగా చేతులు పరిశుభ్రంగా భోజనానికి ముందు, టాయిలెట్ కి వెళ్లి వచ్చిన తర్వాత సబ్బుతో గాని హ్యాండ్ వాష్ తో గాని చేతులను శుభ్రపరుచుకోవాలని సూచించారు. వీలైనంతవరకు కాచి చల్లార్చిన నీళ్లు తాగాలని, బయట హోటల్లో అపరిశుభ్రంగా ఉన్న ఆహార పదార్థాలను తినకుండా ఇంటిలో పరిశుభ్రంగా వండుకున్న ఆహార పదార్థాలను వేడిగా భుజించాలి, ఫ్రిడ్జ్ లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను సేవించకూడదని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అంగన్‌వాడీ కేంద్రంలో పరిశుభ్రమైన తాగునీరు పిల్లలకు అందుబాటులో ఉంచాలని, కేంద్ర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు పిల్లలకు భోజనం వండేటప్పుడు పరిశుభ్రత పాటించాలి అని తెలిపారు. వాటర్ ట్యాంక్ ,సంపులు శుభ్రపరచుకుని ఆ నీళ్లను మాత్రమే వాడుకోవాలని, గృహ సందర్శనలు చేసి పరిసరాలు పరిశుభ్రంగా పెట్టుకోవలసిన ఆవశ్యకత గురించి పోషక విలువలు తగ్గకుండా వంట చేసే విధానం పైన ప్రజలకు అవగాహన కల్పించాలి అంగన్వాడీ కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు జింక్ టాబ్లెట్లు, సిరప్ అందుబాటులో ఉంచుకొని అవసరమైన వారికి అందించాలని తెలిపారు. అనంతరం సిడిపిఓ పద్మజ మాట్లాడుతూ జులై 1వ తేదీ నుండి 31 ఆగస్టు వరకు కార్యక్రమాలు క్షేత్ర స్థాయిలో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూపీహెచ్సీ గోవింద పాలెం పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఐసిడిఎస్ సూపరువైజర్లు బి గీతాంజలి, సంధ్య, అనిత పాల్గొన్నారు.

డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన

ప్రజాశక్తి -వెదురుకుప్పం: వెదురుకుప్పం లోని డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ఫలితాలు గురించి ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.అన్నపూర్ణ శారద, ఐక్యుఎసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.వెంకటేష్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎక్సైజ్ డిపార్ట్మెంట్ (సెబ్) కార్వేటినగరం సిఐ లక్ష్మీ దుర్గయ్య విద్యార్థులతో పాటు కళాశాల సిబ్బందితో మాట్లాడుతూ డ్రగ్స్ ఆరోగ్యం పై చూపించే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు వివరించారు. మత్తు పదార్థాలకు దగ్గర కాకుండా దాన్ని నివారించే మార్గాల గురించి వివరించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే సమస్యలు ఏమిటో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థులకు చాలా ఉపయోగ కరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. డ్రగ్స్ దుర్వినియోగం దారి తీస్తుందని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, అధ్యాపక బృందం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు

మంత్రి గొట్టిపాటిని కలిసిన ఎమ్మెల్యే



ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన గొట్టిపాటి రవికుమార్ తాడేపల్లిలోని మంత్రి ఛాంబర్ లో గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ శనివారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో విజయవాడలో ఉంటున్న ఎమ్మెల్యే పలువురు నేతలు కలిసి అభినందనలు తెలిపారు. గూడూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని మంత్రిని కోరారు.

భక్తులకు అన్నదానం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని ద్రౌపదీ దేవి సమేత ధర్మరాజుల ఆలయ మాజీ ఛైర్మన్ బిసి రాజా మేస్త్రి జ్ఞాపకార్థం సుమా రు మూడు వందల మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్ర మాన్ని రాజా మేస్త్రి సతీమణి, మాజీ కౌన్సిలర్ లతమ్మ. తన కుమారుడు మాజీ మున్సిపల్ ఛైర్మన్, బీసీ ఆర్ యుగంధర్ చేతుల మీదుగా భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ తన తండ్రి ఆలయ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ఆలయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారని పేదలకు అనేక సేవా కార్యక్రమాలు చేశారని ఆయన బాటలోనే నడుస్తూ అన్నదానం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ ఆర్చి నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని రాచపాలెం గ్రామంలో కొండపై వున్న లక్ష్మీ కనకదుర్గమ్మ గుడి ఆర్చి నిర్మాణానికి మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎస్.ప్రతాప్ రాజు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎబ్బురు శ్రీనివాసులు బ్రదర్స్ సహకారంతో, గ్రామ ప్రజలందరి సహాయ సహకారాలతో అమ్మవారి గుడి ఆర్చి నిర్మాణం చేపట్టామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పీఠాధిపతి సద్గురు శివానంద స్వాముల వారు, కనకదుర్గమ్మ భక్తులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE::PUTTUR
A.S.No: 18/2022

Pathapalyam Seshadri @ P. Sesha Rao and Others ... **Appellant**
V/s
Kammapalli Nagamma and others ... **Respondents**

NOTICE TO THE RESPONDENTS NO.1 TO 4

Kammapalli Nagamma, W/o. K. Jayarama Naidu, Kammapalli Mamatha, D/o. Jayarama Naidu, D/o. Jayamma Naidu, Kammapalli Anitha, D/o. Jayarama Naidu, D/o. Jayamma Naidu, Kammapalli Varadarajulu, S/o. K. Jayarama Naidu, Papireddypalli Village, Eguvaripunjayapura Village, S.R. Puram Mandal.

Please take notice that te above case stands posted to 24.06.2024 for your appearance. Do appear and file your objection ifany oh that day at 10:30am in the above mentioned court else the matter will be decided in your absence.

T.M. PURUSHOTHAM, B.A., B.L.,
Advocate for Appellants, Tirupati

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION) SRIKALAHASTI
I.P. NO. 10/2022

Between:-
Bathala Govindu Chetty ...**Petitioner**
And:-
Sadu Usha and 18 others ...**Respondents**
To
R-15. T. Venkateswaralu, S/o V. Muniraju, residing at Door No. 12-101, Weavers Colony. Narayanavanam Town and Mandal, Chittoor District.

NOTICE TO RESPONDENTS NO. 15

Please take Notice that the above Insolvency petition filed by the Petitioner for adjudging the petitioner as insolvent and the matter is posted to 28-06-2024 for your appearance either in person or through your counsel at 10.30 a.m., in the above court in the event of your absence, the matter will be decided ex-parte.
Date of hearing: 28-06-2024.

(BY ORDER OF COURT)
G.RAJESWARA RAO,
ADVOCATE FOR PETITIONER

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
ఆదివారం 23 జూన్ 2024

ఇంటర్ ఫలితాలలో... 'శశి' హవా

ప్రజాశక్తి- తిరుపతి సిటీ

తనపల్లిలోని శశి జూనియర్ కాలేజీ విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో అత్యధిక మార్కులతో పాటు ఉత్తమ ఫలితాలను సాధించి అగ్రస్థానంలో నిలిచి తమ హవాను కొనసాగించారని ఆ సంస్థ చైర్మన్ బూరుగుపల్లి రవికుమార్ తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు టివిఎస్ఎన్ వి.రవితేజ 985, జీ.కేశవ చౌదరి 985, ఎన్.లక్ష్మీప్రసాద్ 983, ఐ.యశ్వంత్ కుమార్ 982, ఎస్.అభిషేక్ 978 మార్కులు సాధించడమే కాకుండా 900 మార్కులకు పైగా 44.3 శాతం, ప్రథమ సంవత్సరం ఎంపిసి విభాగంలో 470 మార్కులకు కే.కోమల్ 463, ఎం.మిథున్ 462, ఎన్ఆర్.జితేంద్ర రెడ్డి 460. బిపిసి విభాగంలో 440 మార్కులకు బి.ఆయేషా 432, డి.అబ్దుల్ వాజిద్ 429 మార్కులు,400 మార్కులకు పైగా 48.3 శాతం సాధించారు. ప్రథమ సంవత్సరంలో 98.9 శాతం, ద్వితీయ సంవత్సరంలో 97.5 శాతం ఉత్తీర్ణత సాధించి తిరుపతి జిల్లాలోని ప్రవేట్ జూనియర్ కాలేజీలలో ప్రథమ స్థానాన్ని సాధించడం గర్వకారణమని కళాశాల సీఈఓ. ఎన్విజి ప్రసాద్, డీన్ డాక్టర్ ఎన్.హరినాథ్ రెడ్డి, ఇన్చార్జ్ కె.రామారావు తెలిపారు. ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేసిన విద్యార్థినీ విద్యార్థులను, అధ్యాపక బందాన్ని, వైస్ చైర్మన్ లక్ష్మీ సుప్రియ, డైరెక్టర్స్ బూరుగుపల్లి కిరణ్ కుమార్, స్వాతి అభినందించారు

ఇంటర్ ఫలితాలలో 'శ్రీచైతన్య' ప్రభంజనం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ

ఇంటర్ బోర్డు 2024 ఫలితాలలో రాష్ట్రస్థాయి మార్కులతో శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు ఎప్పటిలాగే అగ్రస్థానం కొనసాగించారని ఆ విద్యాసంస్థల ఏజిఎం బివి.ప్రసాద్ తెలిపారు. స్థానిక గాంధీ రోడ్డు లోని ఆ కళాశాల ప్రాంగాణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ ఎంపిసి ఫలితాలలో ఓ. మధుమిత (989), కె.పి. మోక్షిత (987), టి. లోహిత్ (987), గురువరన్(987), జిబి.కీర్తి (986), ఎం.బిందు (986), సి.లిఖిత (985), బి.సాయిస్వరూప (985), యం. సాయి నవనీత (985), ఎ. రాఘవి (985), టి. అమతవర్షిణి (985), బి. సాయికీర్తన (985), జి. భార్గవి (985), షేక్ షమీర్ అహమ్మద్ (985), యం,వి. కల్పన (985), బి. దివ్య (985) వంటి అగ్రస్థాయి మార్కులతో పాటు 950 పైన 684 మంది, 900 పైన 1918 మంది నిలిచారు. బైపిసిలో విభాగంలో కె. ప్రియదర్శిని 986, డి. దివ్య 985, టి. కల్పన 984, యం. హిమవర్ష 983 వంటి ఉత్తమ మార్కులతో పాటు 950 పైన 84 మంది , 900 పైన 650 మంది నిలిచారు. జూనియర్ ఎంపిసిలో 470 మార్కులకు గాను ఎం.కీర్తన, ఎం.మహేశ్వరి, జె.మహేష్, వి.సందీప్ 466, పి.జ్ఞానదీక్షిత, పి.పవన్కుమార్, టి.నాగసారిక, ఎండి.జావిద్ 465 మార్కులతో పాటు 450పైగా 364 మంది , 400కు పైగా 2016 మంది విద్యార్థులు నిలిచారణి, బైపిసి విభాగంలో 440 మార్లుకు ఎన్.హరిత, ఇ.భువన హాసిని, టి.శారదదేవి, ఎం.గీతిక 433 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారని, వీరితో పాటు 420కి పైగా మార్కులు 39 మంది, 400కు పైగా మార్కులు 3411 మంది విద్యార్థులు సాధించారన్నారు. పోటీ పరీక్షలలో టాప్ ర్యాంకకుల సాధనే ధ్యేయంగా కృషి చేస్తూ, ఇంటర్ మీడియట్ పరీక్షలలో కూడా టాప్ మార్కులు సాధన అనేది తమ సంస్థ విశేష ప్రణాళికలు, ఉత్తమ మెటీరియల్స్, అధ్యాపకుల నిరంతర కృషి, ప్రోత్సహంతోనే సాధ్యమన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ సుష్మా, నాగేంద్ర, డీన్లు కెఎల్జి.ప్రసాద్, రామమోహన్రావు, కుమార్, బాస్కర్లతో పాటు ప్రిన్సిపాల్, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇంటర్లో కృష్ణారెడ్డి బివికె గ్రూప్ ప్రభంజనం

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: ఇంటర్ ఫలితాలలో కృష్ణారెడ్డి బివికె జూనియర్ కళాశాల గ్రూప్స్ (డాక్టర్స్ మెడికల్ అకాడమి అమరావతి ఐఐటి అకాడమి) ప్రభంజనం సృష్టించిందని ఆ విద్యాసంస్థల ఛైర్మన్ కృష్ణారెడ్డి తెలిపారు. స్థానిక ఎయిర్బైపాస్ రోడ్డులోని ఆ విద్యాసంస్థల ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలో తిరుపతిలోని కృష్ణారెడ్డి బివికె గ్రూప్ (డాక్టర్స్ మెడికల్ అకాడమి అమరావతి ఐఐటీ అకాడమీ) విజయ దుందుభి మోగించింది. ఈ విజయాలు సాధించడానికి దోహదపడిన అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థుల తల్లిదండ్రులకు కళాశాల ఛైర్మన్ బివి కృష్ణారెడ్డి కతజ్ఞతలు తెలిపారు. జూనియర్ బైపీసీలో పి.శ్రీలక్ష్మి 434/440, ఎన్.కిరణ్మయి 432,టి. హేమంతి 432, ఎస్.మహమ్మద్ సాదిక్ 431, కె.కావ్య 430, జూనియర్ ఎంపీసీలో ఎం.సాయి నికిత 464, సిద్దవటం నందిని 464, బి.భువనేశ్వరి 464, కె.జాహ్నవి 464, గూడ లాస్య 464, సీనియర్ ఇంటర్మీడియట్లో.. ఎం.జయని (ఎంపీసీ) 988/1000, బి.రోషిత (బైపీసీ)986 మార్కులు సాధించారని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను ఆ సంస్థ డైరెక్టర్ పార్థివ్, అధ్యాపకులు అభినందించారు.

అశ్వమేధలో అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి ఎయిర్ బైపాస్ రోడ్డులోని 'అశ్వమేధ' జూనియర్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అద్భుతంగా రాణించినట్లు డైరెక్టర్లు అబ్దుల్ ఖత్, టి.ఎం.గోవర్ధన్ తెలిపారు. వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రథమ సంవత్సరం బైపిసిలో డి.వర్షశ్రీ 433, ఏ.జోస్ 432, 429, 429 మార్కులు వచ్చాయని, వీరితో పాటు 45మంది 400 మార్కులకు పైగా పొందారన్నారు. ఎంపిసిలో డి.శ్రీవైష్ణవి 462, వెంకటరెడ్డి 462, పి.డేఫ్ 461, 462, ఎస్.వెంకట సాయి 460, 460 కె.యశస్వి 460 వీరితో పాటు 140మంది 400కు పైగా మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం బైపిసిలో సాయిప్రీతి 986, సుప్రీత్ 980, నియతి 979, పునీత్ అభిషిత్ 975, మార్కులు వీరితో పాటు 50మంది 900కు పైగా మార్కులు సాంధించారు. సీనియర్ ఎంపీసీ ఎం.అనూష 986, సాయి స్నేహ 986, ఏ.దీపకీ 972 వీరితో పాటు 62 మంది 900 పైగా మార్కులు సాధించారు. విద్యార్థులను డైరెక్టర్లతో పాటు ప్రిన్సిపాళ్ళు సుమతి, రామయ్య అధ్యాపకులు అభినందించారు.

టెన్త్లో బాబా విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీబాబా విద్యానికేషన్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రతిభ చాటారని ఆ స్కూల్ చైర్మన్ డాక్టరు ఎల్.రమేష్ బాబు తెలిపారు. స్థానిక బైరాగిపట్టెడలోని ఆ స్కూల్ ప్రాంగాణంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పదో తరగతిలో తమ విద్యార్థి ఫర్జానా 581 మారులతో స్కూల్ టాపర్గా నిలిచిందన్నారు. బి.మౌనిశ్రీ 568, కె.బావన్ 568, మార్కులు సాధించారని, తమ స్కూల్కు చెందిన 17 మంది విద్యార్తులు 500కు పైగా మార్కులును సాధించారని వెల్లడించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. వారికి సహకరించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.



ఎవరి గమ్యం ఎటో..!

- స్థానచలనంపై అధికారుల్లో అనుమానాలు
- మొదలైన పైరవీల పర్వం..
- ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకునే యత్నాలు

ప్రజాశక్తి - పూతలపట్టు

చిత్తూరు జిల్లాలోని పలు శాఖలో అధికారులకు బదిలీల జ్వరం పట్టుకుంది. నూతన ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ఆయా శాఖల్లో వారికి అనుకూలమైన వారిని తెచ్చిపెట్టుకునేందుకు అధికార పార్టీ ప్రజాప్రతినిధులు పావులు కదుపుతున్నారు. కనివిని ఎరుగని రీతిలో అధికారంలోకి వచ్చిన కూటమి మంత్రివర్గ విస్తీర్ణం కూడా పూర్తి చేసుకుంది. జిల్లా వాసే ముఖ్యమంత్రి కావడంతో జిల్లాలో అంతా తమకు అనుకూలమైన అధికారులే ఉండాలన్నది అధికార పార్టీ ఆకాంక్షగా తెలుస్తోంది. ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలంటే తమకు అనుకూలంగా ఉండే అధికారులు ఆయా స్థానాల్లో ఉంటే మేలు జరుగుతుందని ప్రజాప్రతినిధులు ఆలోచిస్తున్నారు. గతంలో జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని వివిధ శాఖల్లో పనిచేస్తున్న కొందరు అధికారులు, సిబ్బందిని మార్చాలని రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన టిడిపి ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

కొంతమంది అధికారులపై ప్రత్యేక దృష్టి

గత వైసిపి ప్రభుత్వంలో పనిచేసిన కొంతమంది అధికారులపై ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఇప్పటికే జరుగుతున్న పరిణామాలను చూస్తే అర్థమవుతుంది. ఐఏఎస్ ఐపీఎస్ ఇతర జిల్లా జిల్లాస్థాయిలోని కొందరి అధికారులపై వేటు తప్పదని వార్తలు వినిపిస్తున్నాయి. వీరితోపాటు మండల స్థాయిలో వైసీపీ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులను తిరిగి పెట్టుకోవడానికి ప్రజాప్రతినిధులు ససేమిరా అంటున్నారు.. ఇప్పటికే పలుచోట్ల అధికారుల పై ప్రస్తుత ప్రభుత్వ ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేసిన దృశ్యాలను కూడా వీక్షించాం. ముఖ్యంగా రెవెన్యూ, పోలీస్ శాఖలో తమకు అనుకూలంగా ఉన్న వారిని తెప్పించుకునేలా ఆయా ఎమ్మెల్యేలు జాబితాలు కూడా సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో అధికారులు కూడా వారికి నచ్చిన ప్రాంతాలలో పోస్టింగులు తెచ్చుకోవడం కోసం పైరవీలు ప్రారంభించారు. తమకు తెలిసిన ముఖ్య నేతలతో సిఫార్సులు చేయించుకుంటున్నారు. కొందరు అధికారులు మాత్రం తమ స్థానాలను కాపాడుకునేందుకు ప్రజాప్రతినిలతో రాయబారాలు చేస్తున్నారు. మరో నెల రోజుల్లో అన్ని శాఖల్లోనూ దాదాపు ఇప్పుడున్న అధికారుల స్థానంలో కొత్త వారు వచ్చే అవకాశాలు మాత్రమే స్పష్టంగా కనిపిస్తున్నాయి.

అధికారుల్లో గుబులు

మొదలైంది.. స్థానచలనం తప్పదేమో.. ఎక్కడ ఎటువైపు వెళ్లాల్సి వస్తుందోనని లోలోపల మదన పడుతున్నారు. దీంతో ముందస్తుగా అనువైన ప్రజాప్రతినిధులను ప్రసన్న చేసుకోవడంలో నిమగ్నమై ఉన్నారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం కొలువు తీరింది. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టింది .ప్రభుత్వం మారడంతో ప్రభుత్వ శాఖ ప్రక్షాళన దిశగా అడుగులు పడుతున్నాయి. జిల్లా నుంచి మండల స్థాయి వరకు దాదాపు అన్ని శాఖల్లో అధికారులకు స్థాన చలనం తప్పదనే చర్చ ఉద్యోగ వర్గాల్లో నడుస్తోంది. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర ముఖ్య శాఖలో అధికారుల మార్పులు జరుగుతుందనే ప్రచారం నడుస్తోంది. ఈ సమయంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులకు బదిలీల జ్వరం పట్టుకుంది. ఉద్యోగులు ఏదో ఒక విధంగా తమకు అనుకూలమైన చోట పోస్టింగ్ తెచ్చుకునేందుకు ముమ్మర యత్నాలు చేసుకుంటున్నారు.

సిఎం పర్యటనకు పక్కాగా ఏర్పాట్లు

జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 25, 26న కుప్పం పర్యటన సందర్భంగా సభాస్థలాన్ని, భద్రతా ఏర్పాటులను చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు పరిశీలించారు. కుప్పం బస్టాండ్ వద్ద బహిరంగ సభ ఏర్పాట్లను, పీఈఎస్ కాలేజీ ఆవరణలో హెలిపాడ్ స్థలాన్ని, పార్టీ నేతలతో మీటింగ్ జరుగు స్థలం, విఐపిలు, ప్రజల వాహన పార్కింగ్ స్థలాల్ని పరిశీలించారు. భద్రత, ట్రాఫిక్ తదితర అంశాలలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం సిఎం కాన్వాయ్కి సంబంధించిన రూట్ మ్యాప్ను క్షుణ్ణంగా పరిశీలించి, హెలిప్యాడ్ నిర్మాణం చుట్టూ బ్యారికేడ్ల ఏర్పాట్లు, ముఖ్యమంత్రి ప్రసంగించే సభావేదిక, ప్రజలు లోపలకి వచ్చే/పోయే మార్గాలు, విఐపి వాహనాల పార్కింగ్ స్థలం వద్ద బందోబస్తు, హంద్రీ- నీవ కాలువ వద్ద భద్రత ఏర్పాటులను పరిశీలించారు. మీటింగ్ ప్లేస్ చుట్టూ గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు, ముఖ్య నాయకుల వాహనాలకు, ఇతరుల వాహనాలనకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. కుప్పం డీఎస్పీ శ్రీనాథ్, కుప్పం ఇన్స్పెక్టర్ రమణ, ఈశ్వర్ రెడ్డి, ఎస్ఐలు పాల్గొన్నారు.



సిఎం కుప్పం పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు

'ప్రైవేటు' దోపిడి

- విచ్చలవిడిగా స్టేషనరీ, యూనిఫామ్ అమ్మకాలు
- డివైఈఓకు విద్యార్థి సంఘ నాయకుల ఫిర్యాదు
- ఎంఈఓ తనిఖీలు బయటపడ్డ ప్రైవేటు లూటీ



ప్రజాశక్తి- పుంగనూరు

మున్సిపల్ కేంద్రంలో ఉన్న 20 ప్రైవేటు పాఠశాలల్లో ఇష్టారాజ్యంగా యథేచ్ఛగా స్టేషనరీ, యూనిఫామ్ అధిక ధరలకు అమ్మకాలు చేస్తున్నారు. ఒక్క పాఠశాల కూడా నిబంధనలు మేరకు ఉండడం లేదని పట్టణంలో ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. ఒక్కో విద్యార్థికి వెయ్యి రూపాయలు పడే పాఠ్య పుస్తకాలను రూ.4500లకు అమ్మకాలు చేస్తున్నారు. పట్టణంలో ప్రభుత్వ అనుమతుల్లోని నవోదయ కోచింగ్ సెంటర్లు చాలా ఉన్నాయని, ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి సుమారు 500 మంది విద్యార్థులు ప్రభుత్వ బడులలో చదువుతూ కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకోవడం జరుగుతున్నది. దీనిపై పత్రికల్లో వార్తలు వచ్చిన కనీసం జిల్లా విద్యాశాఖ కూడా స్పందించకపోవడం ఏమిటని పట్టణ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వం విధించిన నిబంధనలు ఇలా ఉన్నా..

- జీవోలోని సెక్షన్ 1(సి) ప్రకారం పాఠ్యపుస్తకాలు, స్టేషనరీ, యూనిఫాంలను స్కూల్ యాజమాన్యం సూచించే చోటే కొనాలన్న ఖచ్చితమైన నిబంధన లేమి పెట్టరాదు. వీటి అమ్మకాలకు పాఠశాలల్లో కౌంటర్లు ఏర్పాటు చేయరాదు. విద్యార్థుల తల్లిదండ్రులకు నచ్చిన షాపులో కొనుగోలు చేయవచ్చు.
- సెక్షన్ 8(1) ప్రకారం పాఠశాలల బోర్డులపై ఇంటర్నేషనల్, ఐఐటి, ఒలంపియాడ్, కాన్సెప్ట్, ఈటెక్నో అనే తోకలేవి తగిలించరాదు. కేవలం పాఠశాల అని మాత్రమే ఉండాలని నిబంధనలు ఉన్నా.. వీటిలో ఏ ఒక్కటిని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు పాటించడం లేదు. స్కూల్ యాజమాన్యాలు చేస్తున్న స్టేషనరీ యూనిఫామ్ బుక్స్ పేరుతో లూటీ చేస్తున్నా వీటిపై విద్యాశాఖకు ఫిర్యాదు చేస్తున్న వారు నామమాత్రపు తనిఖీలు మాత్రం నిర్వహిస్తున్నారు కానీ చర్యలు మాత్రం శూన్యం. పట్టణంలో ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు, కార్పొరేట్ స్కూలు అధిక ధరలకు పుస్తకాలు, యూనిఫామ్, స్టేషనరీ అమ్మకాలు చేస్తున్నారని విద్యార్థి సంఘ నాయకులు డీవైఈవోకి ఫిర్యాదు చేశారు. దీనిపై మండల ఎంఈఓకి తనిఖీ చేయమని చెప్పడంతో పట్టణంలోని సూర్యనగర్లో ఉన్న కష్ణారెడ్డి చైతన్య స్కూల్ను ఎంఈఓ 1 చంద్రశేఖర్ రెడ్డి, విద్యార్థి సంఘ నాయకులతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పుస్తకాలు, యూనిఫామ్, స్టేషనరీ అమ్మకాలు చేస్తున్న దృశ్యాలు బయటపడ్డాయి. అయితే సిబ్బంది మాత్రమే అక్కడ ఉండడం, అ పాఠశాల హెచ్ఎం అందుబాటులో లేకపోవడం సెల్ ఫోన్లో ప్రయత్నించగా పనిచేయకపోవడం జరిగింది. వీటిని ఎంఈఓ తన సెల్ఫోన్ ద్వారా ఫోటోలు తీసి ఉన్నతాధికారులకు పంపిస్తానని చెప్పడం జరిగింది. ఇలాంటి పాఠశాలలపై విద్యాశాఖ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

అవకతవకలను పూర్తిగా ప్రక్షాళన చేస్తాం: సిఎం చంద్రబాబు





ప్రజాశక్తి- ఐరాల, పూతలపట్టు: ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి ఆలయ వేదపండితులు వేద ఆశీర్వచనం చేశారు. శుక్రవారం రాత్రి విజయవాడలోని ఆయన నివాసంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ సమక్షంలో కాణిపాక వరసిద్ధి వినాయకుని ఆశీస్సులను, వేద పండితులు నారా చంద్రబాబు నాయుడుని ఆశీర్వదించగా, స్వామి శేషవస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలతో పాటు స్వామి వారి చిత్రపటాన్ని పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్ అందజేశారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వంలో కాణిపాక ఆలయంలో ఎన్నో అవకతవకలు జరిగాయని, వాటిని పూర్తిగా ప్రక్షాళనచేసి సామాన్య భక్తులకు అవసరమయ్యే నిర్ణయాలు తీసుకోవాలని చంద్రబాబు ఎమ్మెల్యేకు సూచించారు. హిందూ దేవాలయాల పవిత్రతను ఉందని, ఖచ్చితంగా ఆ దిశగా ప్రయత్నం చేస్తానని, సామాన్య భక్తులకు త్వరితగతిన దర్శన భాగ్యం లభించే విధంగా చర్యలు తీసుకుంటానని చంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం ఏపి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్కి కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయ వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. శనివారం విజయవాడ ఉండవల్లిలో ఆయన నివాసంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ సమక్షంలో కాణిపాక వరసిద్ధి వినాయకుని ఆశీస్సులను మంత్రి నారా లోకేష్ అందుకున్నారు. వేద పండితులు నారా లోకేష్ను ఆశీర్వదించి స్వామి శేషవస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలతో పాటు స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. కాణిపాకం వేద పండితులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

డయేరియా విషయంలో నిర్లక్ష్యం తగదు : కలెక్టర్



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: డయేరియా విషయంలో నిర్లక్ష్యం తగదని మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైద్య,ఆరోగ్యశాఖ సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ ఆదేశించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్టాప్ డయేరియా క్యాంపెయిన్ -2024 కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులైన ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, స్త్రీ శిశుసంక్షేమశాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ డయేరియా నియంత్రణ వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జూలై 1 నుండి ఆగస్టు 31 వరకు రెండు నెలల పాటు ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈకార్యక్రమంలో సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. మంచినీటి పైపులైన్లు, లీకేజిలు లేకుండా చూడాలన్నారు. విలేజ్ సెక్రటేరియట్, ఎఎన్ఎం, అంగన్వాడీ సిబ్బందితో ఇంటింటా ప్రచారంచేయాలన్నారు. గ్రామ వార్డు సచివాలయాల సిబ్బందిని, ఎఎన్ఎం అంగన్‌వాడీ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పూర్తి భాగస్వామ్యంతో వ్యక్తిగత పరిశుభ్రతపై ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టాలన్నారు. ఐదేళ్ళ లోపు చిన్నారులు ఎవరూ డయేరియాతో చనిపోకూడదనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమంను చేపట్టిందన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, చేతులను శుభ్రంగా ఉంచుకోవడం, వ్యర్థాల సక్రమ నిర్వహణ, సురక్షిత తాగునీరు, ఫంక్షనల్ టాయిలెట్సుపై ఇంటింటా ప్రచార కార్యక్రమం చేపట్టి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ ట్యాబ్లెట్లు పంపిణీకి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా రోటావైరస్, మీజిల్స్ ఇంజక్షన్లు వేయడం వంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. హైరిస్క్ ఏరియాల్లో ర్యాపిడ్ యాక్షన్ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సంబంధిత శాఖల భాగస్వామ్యం తోపాటు వివిధ స్వచ్ఛంధ సంస్థలను కూడా ఈప్రచార కార్యక్రమంలో భాగస్వాములను చేయాల్సి ఉంటుందనన్నారు. డయేరియా నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలనన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ఈ విజయ్ కుమార్, డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, జెడ్పి సిఈఓ గ్లోరియా, డిపిఓ లక్ష్మి, అడిషనల్ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ ప్రసాద్, జిల్లా స్త్రీశిశు సంక్షేమశాఖ అధికారి నాగశైలజ అధికారులు పాల్గొన్నారు.

జిల్లా రాపిడ్ రెస్పాన్స్ టీం, టాస్క్ పోర్స్ టీం ద్వారా డయేరియా నిలుపుదల

అడిషనల్ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ వెంకట ప్రసాద్

జిల్లాలో వివిధ గ్రామాలలో, వివిధ కారణాల ద్వారా సంభవించిన డయేరియా ప్రస్తుతం అందరూ లైన్ డిపార్ట్మెంట్ శాఖల సహకారంతో అదుపులో ఉందన్నారు. ఎక్కడైనా అనుమానితో కేసులు వచ్చిన వెంటనే జిల్లా టాస్క్‌ఫోర్స్ టీం ద్వారా వెంటనే ముందస్తు జాగ్రత్తలతో ఎలాంటి మరణాలు సంభవించకుండా డయేరియా వచ్చిన కేసులు పూర్తిగా తగ్గిపోయేంట వరకు ఆ గ్రామాలలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తూ డయేరియా రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏఎన్ఎం ఆశా కార్యకర్తల ద్వారా అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.

ఎస్పీ ఆకస్మిక తనిఖీలు



ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ విఎన్.మణికంఠ చందోలు శనివారం ఆకస్మిక తనికీ చేశారు. పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుల్లో పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై కేసుల ఫైల్స్‌ను పరిశీలించి నిందితులు అరెస్ట్ కాని కేసులలో నిందితులను త్వరగా అరెస్ట్ చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. బ్లాక్ స్పాట్స్ సందర్శించి రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, సమర్థవంతమైన నేర నియంత్రణ, నివారణ చర్యలు చేపట్టాలని, అదే విధంగా రాత్రి, పగల బీట్ల పనితీరును నిరంతర మానిటరింగ్ చేయాలని, అప్పుడు నేరాలు తగ్గుతాయని తెలిపారు. మహిళా పోలీసులు ఇంటింటికి వెళ్లి మహిళలపై జరుగుతున్న నేరాలు, మ్యాట్రిమోనియల్ ఇష్యూస్ వివరించాలని, సైబర్ నేరాలు, ముఖ్యంగా లోన్ యాప్ ల మోసాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ , ఫోక్సో నేరాలపై అవగాహన కల్పించాలన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు తీసుకున్న చర్యలను సమీక్షించారు. రోడ్డు భద్రతా నియమాల ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలని, డ్రంకన్ డ్రైవ్, రోడ్డు భద్రతా నియమాలపై కళాశాలలు, పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని ఎస్పీ తెలిపారు. ఎస్ఐ కృష్ణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

పంటలపై గజ దాడులు



ప్రజాశక్తి- సోమల: మండలం సోమల పంచాయతీ నెరుకూరువారిపల్లి గ్రామ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి ఏనుగుల గుంపు సంచరించి పంట పొలాలపై దాడి చేశాయి. నెరుకూరివారి పల్లె గ్రామంలో 10 కుటుంబాలు నివాసాలు ఏర్పరుచుకుని జీవిస్తున్నారు. అటవీ సమీప గ్రామం కావడంతో ఇటీవల ఏనుగుల గుంపు ఈ ప్రాంతంలో సంచరిస్తూ గ్రామ ప్రజలను సమీప ప్రాంత రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. శుక్రవారం అర్ధరాత్రి ఏనుగుల గుంపు గ్రామ సమీపంలోని టమోటా, మొక్కజొన్న, అరటి పంట పొలాలపై దాడి చేసి స్వల్పంగా నష్టపరిచినట్టు, వ్యవసాయ డ్రిప్ పరికరాలు ప్లాస్టిక్ పైపులు ధ్వంసం చేసినట్టు గ్రామస్తులు తెలిపారు. దీనిపై అటవీ శాఖ సిబ్బందికి సమాచారం అందజేసినట్లు తెలిసింది. ఎంత మేర నష్టం కలిగింది, ఎన్ని ఏనుగులు వచ్చాయన్న వివరాలు తెలియరాలేదు. కాగా ఏనుగుల సంచారం చేస్తుండగా వచ్చిన అలికిడికి గ్రామస్తులు ఇళ్లలోనే బిక్కుబిక్కుమంటూ గడిపారు. ఏనుగుల బెడద నుండి ఈ ప్రాంత రైతులను గ్రామస్తులను ఆదుకోవాలని కోరుతున్నారు.

హంద్రీ నీవా కెనాల్ పరిశీలన

ప్రజాశక్తి- శాంతిపురం: మండల పరిధిలోని జలిగానుపల్లి చిన్నారు దొడ్డి గ్రామాల వద్ద హంద్రీనీవా కాలువను జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శివయ్య శనివారం పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 25, 26 తేదీలలో కుప్పం నియోజకవర్గ పర్యటన ఉన్న విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా శాంతిపురం మండలం జల్లిగానిపల్లి చిన్నారుదొడ్డి గ్రామాల వద్ద ఉన్న అందరిని ఒక కాలువను ముఖ్యమంత్రి పరిశీలించినట్లు అందుకే అధికారులు ఏర్పాట్లు చేసేందుకు పరిశీలించారు. మండల అధికారులతో కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్ : వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నగరంలోని లోతట్టు ప్రాంతాలు, మేజర్ డ్రైన్లు, కూడళ్ళు, కాలనీల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని కమిషనర్ డాక్టర్ జె.అరుణ నగరపాలక ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కమిషనర్ నగరంలోని ప్రధాన కూడళ్ళు, పలమనేరు రోడ్డు, సంజయ్ గాంధీ నగర్, ఇరువారం వంతెన, సాంబయ్య కండిగ, కొండారెడ్డిపల్లి తదితర ప్రాంతాల్లో విస్తతంగా పర్యటించి పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రస్తుతం చేస్తున్న మురుగునీటి కాలువల్లో పూడికతీత పనులను మరింత పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. వర్షపు నీటితోఎక్కడా ప్రజలు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కల్వర్టర్లు, కాలనీల్లో, లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వచేరకుండా తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశం చేశారు. సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం తీసుకోవాల్సిన చర్యల పైన సూచనలు చేశారు. ప్రధానంగా నిల్వనీటిలో ఆయిల్ బాల్స్ వేయడం, నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం స్ప్రేయింగ్ చేయాలన్నారు. డయేరియా, మలేరియా కేసులు రాకుండా ముందస్తు చర్యలు పక్కాగా చేయాలన్నారు. ప్రధానంగా ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ వందశాతం జరగాలని, ఎక్కడ చెత్తకుప్పలు పడేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొబ్బరి చిప్పలు పూర్తిస్థాయిలో తొలగించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని ఆరోగ్య అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట ఎంహెచ్వో డా.అనిల్ కుమార్ నాయక్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.



మా రోడ్డును బాగుచేయండి..



ప్రజాశక్తి- సోమల: మండలం పెద్ద ఉప్పరపల్లి గ్రామంలోని నంజంపేట- పెద్ద ఉప్పరపల్లి మార్గంలోని ప్రధాన రహదారి గుంతలమయమై రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని, ఆర్ అండ్‌బి అధికారులు వెంటనే రోడ్డు మరమ్మతులు చేయించి వాహనాల రాకపోకలకు సుగమమార్గం చేయాలని పెద్ద ఉప్పరపల్లి ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పెద్ద ఉప్పరపల్లి ఎన్టీఆర్ కూడలి నుండి నంజంపేట రోడ్డులో రహదారి మొత్తం గుంతలమయమై రాకపోకలకు తీవ్రఇబ్బందిగా మారింది. ముఖ్యంగా వర్షాలు కురిసినప్పుడు గుంతలలో నీరునిలిచి బురదమయంగా మారి వాహన చోదకులు పాదాచారులు వెళ్లేందుకు కూడా వీలుకాని పరిస్థితి ఏర్పడిందని రోడ్డు మరమ్మతు చేయించి ప్రజలు సౌకర్యవంతంగా వెళ్లేందుకు బాగు చేయించాలని కోరుతున్నారు.

పొదుపులతోనే మహిళలకు ఉజ్వల భవిష్యత్తు

అమాక్స్ సీఈఓ దశరథ రెడ్డి

ప్రజాశక్తి - వి కోట



మహిళలు పొదుపులు అలవర్చుకున్నప్పుడే ఆర్థికశక్తిగా ఎదుగలుగుతారని అమాక్స్ సీఈఓ దశరథరెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన వీకోటలో ఓ ప్రైవేట్ కల్యాణ మండపంలో శనివారం ఆక్స్ మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం 27వ సర్వసభ్య మహాసభను సీఈఓ దశరథ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. దశరథ్ రెడ్డి మాట్లాడుతూ వికోట మండలంలో 1986 సంవత్సరంలో యాక్స్ స్వచ్ఛంద సేవాసంస్థను స్థాపించడం జరిగిందన్నారు. సదరు స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా ప్రమోట్ చేయబడిన యాక్స్ మహిళ పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లిమిటెడ్ 1998వ సంవత్సరం వికోట మండలంలో తన కార్యక్రమాలను ప్రారంభించినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో బైరెడ్డిపల్లి, పలమనేరు, శాంతిపురం, చిత్తూరు, పీలేరు మరియు తిరుపతి మండలాల్లో తన కార్యకలాపాలను విస్తరించిందన్నారు. సంస్థలో సభ్యులు చేరిక నిష్క్రమణ సర్వసాధారణమన్నారు. ఆర్థిక సంవత్సరంలో ఆమాక్స్‌లోని 18 సంవత్సరాలు నుండి 65 సంవత్సరాల మధ్య వయసు కలిగిన సభ్యుల రుణాలపై ఇన్సూరెన్స్ చెల్లించడమైనదన్నారు. వీటితోపాటు హెల్త్ ఇన్సూరెన్స్ పథకం, బంగారు తనకాపై అప్పులు, డివిడెంట్లు చెల్లింపు, కార్యాలయాల కంప్యూట రైజేషన్ తదితరాల గురించి వివరించారు. వీటితోపాటు 2023 -24 సంవత్సరిక ఆదాయ వ్యయాలను సభ్యులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సంస్థ పరిధిలోని సభ్యుల పిల్లలు ఈ సంవత్సరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు 526 మందికి సుమారు రూ.75లక్షల మేరా ఉపకార వేతనాలు సర్టిఫికెట్లు అందజేశారు. తన గురువుగారైన జియన్ రెడ్డి పేరుపైన మరి కొంతమంది విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఉన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తుల స్ఫూర్తితో విద్యార్థులు బాధ్యతగా ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. అమ్యాక్స్ సీఈఓ దశరథ రెడ్డి సహకారంతో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు బల్లలు, కంప్యూటర్లు, ఇతర విద్యా సామాగ్రి అందించడం ఎంతో అభినందనీయంమన్నారం. చదువుపై శ్రద్ధచూపి దాతల సహకారాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని కుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి కంకణాల రత్నయ్య విద్యార్థులకు పిలుపునిచ్చారు. తల్లులు ఆర్థిక క్రమశిక్షణ కలిగి పొదుపులు ఆలవర్చుకొని తమ కుటుంబాలను ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడాలని పిలుపునిచ్చారు. వీకోట పట్టణ పరిధిలో ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలను అందించాలని స్థానిక సర్పంచ్ పిఎన్.లక్ష్మమ్మ సీఈఓకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు చదువుకొని సన్మార్గంలో ముందుకెళ్తూ సమాజంలో తమ బాధ్యతలు గుర్తించి తల్లిదండ్రులను గౌరవించాలని ప్రముఖ మిమిక్రీ కళాకారులు రామమూర్తి విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి కళాకారులకు మెంటోలు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈవో కార్తీక్, ఎంఈఓ చంద్రశేఖర్, ఆంజనేయులు రెడ్డి, వెంకటస్వామి కార్యవర్గ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.

'ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : ప్రభుత్వ బడుల్లో మాత్రమే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుతుందని జిల్లా సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ రామచంద్రారెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మండలం బ్రుందమ్మ కాలనీలో శనివారం 'నేను బడికి పోతా' కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలను బడిలో చేర్చే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలను తలదన్నేలా అన్ని వసతులు కల్పించినట్లు తెలిపారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసిన పిల్లలందరూ సమీప పాఠశాలలో విధిగా తదుపరి తరగతి చేరేలా తల్లిదండ్రులు సహకరించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న వసతులను వివరించారు. తల్లిదండ్రులు పిల్లలందరిని తప్పక బడికి పంపేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కాలనీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐఈ కో-ఆర్డినేటర్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంఎస్ ఓ రుక్మాంగద, మండల విద్యాశాఖ అధికారులు భువనేశ్వరి, బాలయ్య, ఉపాధ్యాయులు భక్తవత్సలం, గుణశేఖర్, సిఆర్ ఎంటీలు దేవిప్రియ, మునిమోహన్, లలిత, గాంధీ, స్వప్న, హేమలత పాల్గొన్నారు.



25న కలప వేలం పాట

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మండల పాత తహశీల్దార్ కార్యాలయం శిథిల వ్యవస్థలో వుండడంతో దాన్ని తొలగించాలని కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటీవల తొలగించారు. అందులో పాత కలప లను పాత టేకు కలపకు ఈ నెల 25వ తేదీ వేలం పాట నిర్వహిస్తామని మండల తమశీల్దారు శ్రీనివాసులు గౌడ, మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎం రెడ్డి. తెలిపారు. వారు మాట్లాడుతూ వచ్చే పైకాన్ని ప్రభుత్వ ఖజానాకు చెల్లించాలని ఆదేశించారని ఈ మేరకు పుత్తూరు కమిషనరు, తమశీల్దారు ఆదేశాల మేరకు వేలం పాట వేసేందుకు ఈ నెల 25వ తేదీ ఉదయం10.30 గంటల నుండి 11.30 గంటల వరకు నిర్ణయించారని పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే వేలం పాటలో పాల్గొనవచ్చని తెలిపారు.

పేద విద్యార్థులకు జేసిఐ స్కాలర్ షిప్స్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): పేద విద్యార్థులు మంచి చదువులను అభ్యసిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంచి సంకల్పంతో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ (జేసిఐ) ఉపకార వేతనాలను మంజూరు చేయడానికి సిద్ధమైందని జేసిఐ అధ్యక్షుడు చైతన్య తేజ్, మాజీ అధ్యక్షులు గుణశేఖర్ తెలిపారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9, పదవ తరగతి చదువుతున్న పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25వేలు చొప్పున ఉపకార వేతనాలను అందిస్తామన్నారు. ఈనెల 29లోపు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు 9550976027, 7997991101 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో జేసిఐ కార్యదర్శి శేషసాయి, ఉపాధ్యక్షులు దొరస్వామిరాజు, రత్నశేఖర్, నామారాజేష్ పాల్గొన్నారు.

'సీతమ్మ భూములపై ఆరోపణలు నమ్మొద్దు'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతిలోని పంగులూరి సీతమ్మ భూములను ఎక్కడా నిబంధనలను ఉల్లంఘించి లీజు ప్రక్రియలు జరిపి దోచుకోవడం లేదని ఇలాంటి వదంతులను నమ్మవద్దని పంగులూరి సీతమ్మ ఆర్యవైశ్య ధర్మ సత్రం, శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షులు పామిడి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంగులూరి సీతమ్మ ఇచ్చిన వీలునామా ప్రకారమే ఆ భూముల వినియోగం జరుగుతోందని, ఎక్కడ అక్రమాలకు తావు లేకుండా శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం కు చెందిన ధర్మకర్తలతోనే భూ పరిరక్షణ చట్టబద్ధంగా సాగుతోందన్నారు. సీతమ్మ ఆస్తుల పరిరక్షణతో పాటు, ధర్మ సత్రం నిర్విరామంగా నడవడానికి ఆదాయ మార్గాలను సమకూర్చుకునే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మహేష్, కోశాధికారి శిరీష, రవిచంద్రశేఖర్, కాసా రమేష్, లక్ష్మీనారాయణ, పి.హిమకర్, సుబ్బారావు, తీర్థప్రసాద్, టి.రమేష్, నామా రాజేష్, మిట్టా ప్రదీప్, వెంకట సురేష్ పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండల కేంద్రంలో స్థానిక ఉన్నత పాఠశాలలోనే 2024-25 విద్యా సంవత్సరం నుండి జూనియర్ కళాశాల అడ్మిషన్లు ప్రారంభిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేశవపిళ్లె శనివారం పేర్కొన్నారు. ప్రభుత్వం పెద్దపంజాణి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేశారని, ఈ విద్యా సంవత్సరం ఎంపీసీ, సీఈసీ గ్రూపులు అందుబాటులో ఉంటాయన్నారు. మండలంలోని తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించి, కళాశాల అభివృద్ధికి దోహదపడాలన్నారు.

ఫ్రెండ్లీ పోలీస్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్ కు అసలైన అర్థం చెబుతున్నారు. శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా సమాజ సేవలో సైతం నిమగ్నమవుతూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు. శ్రీకాళహస్తి డిఎస్పి ఉమామహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం టూ టౌన్ పోలీసులు స్థానిక ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో వ్యర్థాలను తొలగించారు. క్రీడా మైదానం వెంబడి మందుబాబులు వదిలి వెళ్లిన చెత్త చెదారాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలను నిషేధించడం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. పోలీస్ శాఖ పిలుపుమేరకు ఫ్రెండ్లీ పోలీసింగ్ లో భాగంగా శ్రీకాళహస్తి పోలీసులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందని కొనియాడారు. మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, టూ టౌన్ సీఐ రారాజు పాల్గొన్నారు.

గ్రామ ఆస్తులను కాపాడండి ..

గ్రామస్తుల వినతి

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: పెళ్లకూరు మండలంలోని తాళ్వాయిపాడు గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా సుమారు నాలుగు వెంచర్లు 10 శాతం భూమిని గ్రామ ప్రయోజనాలకు కేటాయించకుండా సుమారు 25 కోట్ల రూపాయల పైబడిన ఆస్తిని అక్రమ లేఅవుట్ల ద్వారా అమ్మకాలు చేస్తున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని, లేదంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శులను ఆ గ్రామస్తులు శనివారం కోరారు. ఈ విషయమై పలుసార్లు కలెక్టర్‌కి, డిఎల్ పిఓ, మండల అధికారుల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నా ఎలాంటి మార్పు కనిపించ లేదని, రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయి అవార్డు పొందిన గ్రామానికే న్యాయం జరగడం లేదని, న్యాయం జరగని పక్షంలో ఉద్యమం తప్పదని గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి జనార్ధనకు విన్నవించారు. ఈ విషయమై పలుసార్లు లిఖితపూర్వకంగా న్యాయం చేయాలని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ కిలారి గోపి, కే వెంకటాచలపతి , జి బసవయ్య,కే శ్రీనివాసులు, ఎల్ ప్రసాద్, వై. మల్లికార్జున్, ఎస్ వీరయ్య చెన్నపట్నం బాబు ,వెంకయ్య పాల్గొన్నారు.

టిటిడి విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలి: హేమాద్రి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): టిటిడి చెందిన విద్యా సంస్థల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థులకు 50 శాతం రిజర్వేషన్లను కల్పించాలని ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు ఎం.హేమాద్రి యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతిలో విద్యాపరంగా ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో పాలకులు ఏర్పాటుకు చేయకపోవడం బాధాకరమన్నారు. ఫలితంగా పేద విద్యార్థులు కళాశాల విద్యకు అవస్థలు పడవలసి వస్తోందన్నారు. కార్పొరేట్ కళాశాలలో విధించే ఫీజు రుసుములు చెల్లించలేక కళాశాల విద్య పట్ల అనాసక్తి ప్రదర్శించే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ప్రభుత్వం పాఠశాలల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కూడా టీటీడీ విద్యాసంస్థల్లో సీట్లు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. టీటీడీ విద్యాశాఖ అధికారిగా ఉన్న భాస్కర్ రెడ్డి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ సిఫార్సులకు మాత్రమే సీట్లు కేటాయిస్తున్నారని ఆరోపించారు. టిటిడి విద్యాసంస్థల్లో చిత్తూరు జిల్లా విద్యార్థులకు 50 శాతం సీట్లు కేటాయించాలని, లేనిపక్షంలో తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం ముట్టడికి యత్నిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాదిగ విద్యార్థిసేన రాష్ట్ర అధ్యక్షుడు టి.సుధాకర్, భారతీయ దళితసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేడీ, ప్రసాద్, ఎస్వీయూ వైసిపి విద్యార్థి విభాగం నేత ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: జాతీయ మానవ హక్కుల కమిటీని శనివారం ఎన్నుకున్నారు. జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఈ కమిటీ అధ్యక్షులుగా డి సుబ్రహ్మణ్యం, కార్యదర్శి గా టి.మనీ, కోశాధికారిగా బి తిరుమలప్ప, ఉపాధ్యక్షులుగా సాంబశివ, సహాయ కార్యదర్శి. కె. దేవా, భూలక్ష్మి, శివ, గంగిరెడ్డి. రెడ్డప్ప.గౌరవ అధ్యక్షులు. జి. హరి గోవిందు కోఆర్డినేటర్‌గా రవికుమార్ , తిప్పన్నను ఎన్నుకున్నారు. ఆర్గనైజర్లుగా వినోద్ కుమార్, బాలచంద్ర, అన్నపూర్ణ, భూదేవి, శ్యామల, నాలుగు మండలాలకు చెందిన ఈ కమిటీని పలమనేరు పట్టణంలో ఎన్నుకున్నట్లు ఆ కమిటీ జిల్లా నాయకులు డివి మునిరత్నం, వేలాయుధం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సంస్థ ద్వారా రెండు సంవత్సరాల క్రితం ఓ కమిటీని ఎంపిక చేసి ఇప్పటి వరకు 250 ప్రజా సమస్యలపై పోరాడి పరిష్కారం చామన్నారు. ఇలా రెండు సంవత్సరాలు కోసారి కమిటీని రీ ఆర్గనైజేషన్ చేయడంతో ప్రతి ఒక్కరిలోనూ నాయకత్వ లక్షణాలు అలవరచుకొని కొత్త ఉత్తేజంతో ప్రజల కోసం పోరాడడానికి అవకాశం ఉంటుందని ఉపాధ్యక్షులు ఓబుల్ రెడ్డి, చీమనపల్లి సహాయ కార్యదర్శులు గోపాల్ గౌడు, ఆకుల కొత్తూరు చాన్ బాష కడప సత్రం తెలిపారు.



ఎన్నికైన జాతీయ మానవ హక్కుల ప్రాంతీయ కమిటీ సభ్యులు

మండల సమావేశంలో విద్యుత్ సమస్యలపై చర్చ

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి అధ్యక్షతన శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో విద్యుత్ సమస్యలపై ట్రాన్స్‌కో ఏఈ పుణ్యకోటిని పలువురు నిలదీశారు. ఈ సందర్భంగా కాంపాళెం, వీఎసపురం, పెద్దపాలేదు, కలివెట్టు, నెరబైకండ్రిగ, పుత్తేరి, పార్లపల్లి, కొత్తపాళెం, కుంభాకం చిన్నాయ్యగుంట, కాటూరు తదితర గ్రామాలలో విద్యుత్ సమస్యలపై సర్పంచు లు సభలో పెద్ద ఎత్తున గళమెత్తారు. పలు సమావేశాలలో సమస్యలను ఏఈ దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోలేదని తెలిపారు. పుత్తేరి గ్రామంలో విద్యుత్ లైన్లు కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని సర్పంచ్ సభ దృష్టికి తీసుకు వచ్చారు. కాటూరు సచివాలయంకు కరెంటు సౌకర్యం కల్పించక పోవడంతో అంధకారంలో వున్న సిబ్బంది పట్టించు కోలేదన్నారు. దీనిపై మాట్లాడుతూ కాంట్రక్టర్ అందుబాటులో లేనందువ వల్ల చాలా గ్రామాలలో పనులు చేయలేక పోయామని త్వరలోనే అన్ని గ్రామాలలో విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తామని సభ్యులకు హామీ ఇచ్చారు. ఉబ్బలమడుగు జలపాతం కలివెట్టు, తలారివెట్టు, వేణుగోపాల పురం పంచాయతీలకు భాగస్వామ్యం ఉన్నప్పటికీ ఫారెస్టు అధికారులు తమ గ్రామాలను పట్టించుకోవడం లేదని ఆయా సర్పంచులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఉపాధి ఏపీవో భానుప్రియ మాట్లాడుతూ ఉపాధిలో మామిడి, నిమ్మ కొబ్బరి చెట్లు పెంచడానికి ప్రభుత్వం అనుమతులు ఉన్నాయని మీ పంచాయతీ పరిధిలో ఉత్సాహం ఉన్న రైతులకు తెలపాలన్నారు. జాబ్ కార్డులు లేని వారు కూడా తీసుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో తివిక్రమరావు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ పారదర్శకంగా చేపట్టాలి

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో ఆదివారం నుంచి జరిగే సామాజిక తనిఖీ పారదర్శకంగా చేపట్టాలని ఉపాధి హామీ అంబుడ్స్‌మెన్ రసరాయ నాయుడు తెలిపారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ ఎపిఓ భానుప్రియ ఆధ్వర్యంలో జరిగినది 2023 - 24 సంవత్సరంకు సంబంధించి - 720 పనులకు ఖర్చు చేసిన రూ.6.30కోట్లుకు సంబంధించిన సామాజిక తనిఖీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బందితో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక తనిఖీ మండలంలో వారం రోజులు పాటు జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధం చిన రికార్డులను సామాజిక తనిఖీ సిబ్బందికి పూర్తి స్థాయిలో అందజేయలన్నారు. ఈ కార్యక్రమం ఏ పీ ఓ భానుప్రియ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో త్రివిక్రమరావు, ఎస్ఆఆర్పి వెంకయ్య, డీఆర్పీలు పాల్గొన్నారు.



పార్టీ నాయకులను ముఖ్యమంత్రికి పరిచయం చేస్తున్న ఎమ్మెల్యే

ముఖ్యమంత్రిని కలిసిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి- తవణంపల్లి: ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత శనివారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబును తవణంపల్లి టిడిపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తవణంపల్లి మండలం క్లస్టర్ ఇంచార్జ్ ఎంఆర్‌సి మోహన్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి తవణంపల్లి మండల మాజీ జెడ్పిటిసి వెంకటేశ్వర చౌదరి, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ జై చంద్ర నాయుడు, బంగారుపాళ్యం మండల పార్టీ అధ్యక్షులు జై ప్రకాష్ నాయుడు, కానిపాకం మాజీ ఛైర్మన్ మంజునాయుడు కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్, పార్లమెంటు రైతు కార్యదర్శి హరిబాబు నాయుడు పాల్గొన్నారు. పూతలపట్టు నియోజకవర్గంలో పార్టీ గెలుపుకు కృషి చేసిన వారిని ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా పరిచయం చేశారు.

బడి మానేసిన పిల్లలను బడిలో చేర్పించాలి..

ప్రజాశక్తి -సోమల: మండలంలో పాఠశాలల పున: ప్రారంభం తర్వాత బడి మానివేసిన పిల్లలను పనిలో కాకుండా బడిలో ఉండే విధంగా ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులను ఒప్పించి పాఠశాలకు వచ్చే విధంగా చూడాలని మండల విద్యాశాఖ అధికారి శ్రీరాములు అన్నారు. శనివారం మండల కేంద్రమైన సోమల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి ఉపాధ్యాయుల విద్యార్థుల హాజరును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బడి మానివేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య పాల్గొన్నారు.

ఇసుక రవాణాకు అనుమతులు లేవు..

అడ్డుకున్న గ్రామస్తులు

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: ఓకొత్త ప్రభుత్వం కొలువుదీరి సరిగ్గా 24 గంటలు కూడా గడవకముందే నాగలాపురం మండలం సుబ్బానాయుడు కండ్రిగలో నిల్వ ఉంచిన ఇసుక చకచకమంటూ రవాణాకు సిద్ధమైంది. పెద్దపెద్ద యంత్రాలతో సహాయంతో నిల్వ ఉంచిన ఇసుకను టిప్పర్లు,ట్రాక్టర్లలో లోడ్ చేసి రవాణాకు సిద్ధమైన సందర్భంగా స్థానికులు గమనించి అడ్డుకొని సదరు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు తెలిపారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ప్రభుత్వ ఉత్తర్వులు లేని అక్రమ ఇసుక రవాణాను ఆపాలని కలెక్టరుకు తెలిపారు. ఆమేరకు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంటనే నిల్వ ఉన్న ఇసుక రవాణాను ఆపాలని స్థానిక పోలీస్ అధికారులకు, రెవెన్యూ అధికారులకు లిఖితపూర్వ ఆదేశాలు జారీ చేశారు. వెంటనే స్పందించిన అధికారులు వాహనాలలో లోడింగ్ లో ఉన్న ఇసుకను అన్‌లోడింగ్ చేయించి ఆపివేశారు. నిల్వ ఉన్న ఇసుకకు సంబంధించి డంపింగ్ యార్డు వివరాలను పొందుపరచి ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా ఇసుకను రవాణా చేయకూడదని ఈ నిల్వ ఉన్న ఇసుక డంపింగ్ యార్డుకు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయాలని జిల్లా పోలీస్ అధికారులకు, స్థానిక రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా ఇసుక రవాణా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరి కొత్త ప్రభుత్వం ఏర్పడిన సందర్భంగా ఇసుక సరఫరా పై ఎలాంటి పద్ధతిలో అమలు చేస్తారో వేచి చూడాల్సిందే.



పిఎస్ 4 హోటల్ మూసేయండి

మున్సిపల్ కమిషనర్‌కు సిపిఎం వినతి!!

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

మూడు రోజుల క్రితం పిఎస్ 4 హోటల్లో హెల్త్ అధికారి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు నిర్వహించి, సీజ్ చేసిన విషయం తెలిసిందే. హెల్త్ డిపార్ట్మెంట్ నిబంధనలకు వ్యతిరేకంగా ఫ్రిడ్జ్ లో నిల్వ ఉంచిన పదార్థాలతో తిను పదార్థాలు తయారుచేసి హోటల్‌కు వచ్చే కస్టమర్లకు, భక్తులకు పెట్టడం అన్యాయమని, భక్తుల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న పీఎస్ 4 హోటలను మూసివేయాలని సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ అదితిసింగ్‌కు వినతిపత్రం సమర్పించారు. సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం మాట్లాడుతూ తిరుపతి పవిత్రతను దెబ్బతీసేలా పిఎస్ 4 యాజమాన్యం వ్యవహరించిందన్నారు. తిరుపతి నగరంలోని అన్ని హోటళ్లను తనిఖీ చేసి, భక్తుల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు. తిరుపతిలో అదనపు ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌ను నియమించాలని కోరారు. హెల్త్ అధికారులు నిరంతరం తనిఖీలు చేయాలని సూచించారు. కమిషనర్ స్పందిస్తూ నిరంతరం హోటళ్లలో తనిఖీలు చేపడతామని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో నాయకులు కె.వేణుగోపాల్, పి.చిన్నా, ఎ.రాధాక్రిష్ణ, డి.పార్థసారథిరెడ్డి పాల్గొన్నారు.

రేపు కలెక్టరేట్‌లో ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఈ నెల 24 న సోమవారం తిరుపతి కలెక్టరేట్ లో మీకోసం-ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ నిర్వహించ నున్నట్లు ఇన్‌ఛార్జి కలెక్టర్ ధ్యానచంద్ర ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి అధికారులు తప్పనిసరిగా కలెక్టరేట్‌కు రావాలని ఆదేశించారు. అలాగే డివిజన్, మండల, ఎంపిడిఒ, మున్సిపల్ కార్యాలయాల్లోనూ సంబంధిత అధికారులు విధిగా పాల్గొనాలని తెలిపారు.

అధికార పార్టీకి...హామీల సవాళ్లు

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

ప్రజా దృష్టి

టిడిపి కూటమి అధికారంలోకి వచ్చింది.. ప్రమాణ స్వీకారాలు పూర్తయ్యాయి. ఇంకా మిగిలిన ఘట్టమంతా హామీల సవాళ్లు.. ఓటర్లను ఆకట్టుకునేందుకు 'ఉచితం.. ఉచితం' అంటూ హామీలు గుప్పించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ గత ఐదేళ్లలో చేసిన సంక్షేమ పథకాల కొనసాగింపుకే పరిమితమయ్యింది. అయితే టిడిపి కూటమి 'సంక్షేమం.. అభివృద్ధి' అంటూ సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పింది. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సామాజిక పింఛన్లు 4వేలకు పెంపు వంటి హామీలతో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుని అధికారాన్ని చేజిక్కించుకుంది.

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ప్రభుత్వం ముందు ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన సంక్షేమ పథకాల అమలు సవాలు కానుంది. రాష్ట్ర బడ్జెట్ అప్పుల్లో ఉంటే పింఛన్ పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి, కుటుంబంలో ఎంతమంది పిల్లలుంటే అందరికీ అమ్మఒడి పథకాల అమలు చేయాల్సి ఉంది. మరోవైపు బిసిలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని ప్రకటించింది. అన్నా క్యాంటీన్లను పున్ణప్రారంభిస్తోంది. రాష్ట్రంలోనే మొదటి అన్నా క్యాంటీన్‌ను చిత్తూరు ఎంఎల్ఎ గురజాల జగన్మోహన్ నేతృత్వంలో ప్రారంభించారు. పార్టీ మ్యానిఫెస్టోతో పాటు స్థానికంగా ఇచ్చిన హామీలను అమలు చేయాల్సి ఉంది. ఈనెల 25, 26 తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో నారా చంద్రబాబునాయుడు కుప్పం పర్యటనకు రానున్నారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించనున్నారు. అన్నా క్యాంటిన్‌ను ప్రారంభించనున్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాల్వను పరిశీలించనున్నారు. కుప్పంలో బహిరంగసభలో పాల్గొంటారు. కుప్పం బహిరంగసభలో ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుపై స్పష్టత ఇచ్చారని జిల్లా ప్రజానీకం ఎదురుచూస్తోంది. మరోవైపు జిల్లాకు సంబంధించిన కొత్త హామీలేమైనా ఇస్తారేమో వేచి చూడాల్సిందే. నియోజకవర్గ ఎంఎల్ఎలు అందరూ సూపర్‌సిక్స్ హామీలతో పాటు, స్థానిక' వాగ్దానాల అమలుకు శ్రీకారం చుడతారని ఆశిద్దాం.



మన్నవరంకు ప్రాణం పోయండి : చింతామోహన్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

రాయలసీమ జిల్లాలకు వరప్రసాదిని అయిన మన్నవరం బెల్ పరిశ్రమకు ఎన్డీఏ ప్రభుత్వం ప్రాణం పోయాలని మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ డిమాండ్ చేశారు. ఎన్డీఏ ప్రభుత్వంలో కీలక భూమిక పోషిస్తున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాష్ట్ర ప్రయోజనాల నిమిత్తం ఆ దిశగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని సూచించారు. మాజీ కేంద్రమంత్రి చింతామోహన్ శనివారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతంలో నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్టిపిసిఎల్, బెల్ పరిశ్రమ సంయుక్తంగా మన్నవరం వద్ద నెలకొల్పిందని చెప్పారు. రూ. 6 వేల కోట్ల వ్యయం, 30 వేల ఉద్యోగాల లక్ష్యంగా పరిశ్రమ ముందుకు సాగిందని తెలిపారు. అయితే ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మన్నవరం పై నీలి నీడలు కమ్ముకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు ఆ పరిశ్రమ గుజరాత్ తరలిపోయే ప్రమాదం వచ్చిందని ఆందోళన చెందారు. అదేవిధంగా నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే పనులు సైతం బిజెపి ప్రభుత్వ హయాంలో నత్త నడకన సాగుతున్నాయని మండిపడ్డారు. ఇప్పటికైనా ఎన్డీఏ కూటమిలో కీలక పాత్ర పోషిస్తున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు మన్నవరం, నడికుడి-శ్రీకాళహస్తి ప్రాజెక్టులు పట్టాలెక్కేలా చొరవ తీసుకోవాలని కోరారు.

లడ్డూ ధరలో ఎలాంటి మార్పూ లేదు : టిటిడి

ప్రజాశక్తి - తిరుమల

శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనం, లడ్డూ ధరల్లో ఎటువంటి మార్పు లేదని, టీటీడీ ధరలను సవరించిందని పలు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలు అవాస్తవమని టిటిడి స్పష్టం చేసింది. తిరుమల శ్రీవారి రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, రూ. 50 లడ్డూ ప్రసాదం ధరల్లో ఎటువంటి మార్పు లేదని పేర్కొంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం కోసం దళారులను నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది.

ఆహార భద్రత, నాణ్యతపై దృష్టి

ప్రజాశక్తి - క్యాంపస్

ఆహార భద్రత, నాణ్యతపై దృష్టి పెట్టాలని జె.చంగముని చెప్పారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం హోంసైన్స్ విభాగం, ఫుడ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో కెరీర్ మార్గదర్శక ప్రసంగం చేశారు. బెంగుళూరులోని హిందుస్థాన్ కోకోకోలా బెవరేజెస్‌లో క్యూఎస్ఇ ప్రాజెక్టు మేనేజర్ జె.చంగముని పాల్గొని ప్రసంగించారు. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నియమాలు, ఐఎస్ఓ శిక్షణ అవకాశాలను విద్యార్థులకు వివరించారు. సాంకేతిక మార్గదర్శకత్వం కాకుండా, ఉద్యోగాల కోసం అన్వేషణలో వ్యూహాత్మక సలహాలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హోం సైన్స్ విభాగం ఫ్యాకల్టీ సచివంగ, విభాగాధిపతి డాక్టర్ వి.బిందు, డాక్టర్ ఎం.అరుణ, ఐఎఫ్‌టి కోర్సు సమన్వయ కర్త డాక్టర్ జి.శిరీష పాల్గొన్నారు

అధైర్య పడొద్దు అండగా ఉంటా: బియ్యపు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

అధికారాన్ని కోల్పోయినా అధైర్య పడొద్దని, ప్రతి కార్యకర్తకూ అండగా ఉంటానని తాజా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి భరోసా ఇచ్చారు. శనివారం ఆయన స్థానిక వైసీపీ కార్యాలయంలో శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల కార్యకర్తలతో సమావేశమయ్యారు. తనకు అండగా నిలబడ్డ నాయకులకు, ప్రతి కార్యకర్తకు, అభిమానికి ఈ సందర్భంగా కతజ్ఞతలు తెలియజేశారు. టిడిపి దాడులకు వెరవద్దనీ, ఏ కష్టం వచ్చినా తోడుగా ఉంటానని స్పష్టం చేశారు. ఉన్నం వాసుదేవనాయుడు, వయ్యాల కష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అమరరాజకు గ్రేట్ ప్లేస్ టు వర్క్ అవార్డు

ప్రజాశక్తి- రేణిగుంట

గ్రేట్ ప్లేస్ టు వర్క్ అవార్డును అమర రాజ ఎనర్జీ అండ్ మొబిలిటీ గెలుచుకుందని సంస్థ యాజమాన్యం ఆనందం వ్యక్తం చేసింది. సమగ్ర పరిష్కారాల ప్రదాత అయిన అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ లో 2024 సంవత్సరానికి గానూ పని చేయడానికి ఉత్తమమైన కంపెనీగా ప్రతిష్టాత్మకమైన గుర్తింపు లభించిందని యాజమాన్యం సంతోషంగా ప్రకటించింది. ది గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన అధ్యయనం ప్రకారం భారతదేశంలో పని చేయడానికి ప్రసిద్ధి చెందిన ఉత్తమ కంపెనీల జాబితాలో (2024) కంపెనీ ఆకట్టుకునే రీతిలో 68 వ ర్యాంకింగ్‌ను సంస్థ సాధించింది. ఆటో కాంపోనెంట్స్ పరిశ్రమలో అత్యుత్తమ వర్క్‌ప్లేస్ గా కంపెనీ నిలిచింది. గ్రేట్ ప్లేస్ టు వర్క్ (జిపిటిడబ్ల్యు) ఇన్‌స్టిట్యూట్ ప్రపంచవ్యాప్తంగా వర్క్‌ప్లేస్ కల్చర్‌పై అథారిటీగా గుర్తింపు పొందింది. తమ ఉద్యోగులకు సానుకూల పని వాతావరణాన్ని అందించడంలో రాణిస్తున్న సంస్థలను ఈ విశిష్ట సంస్థ గుర్తిస్తుంది. కంపెనీ అందుకున్న ఈ సర్టిఫికేషన్ ర్యాంకింగ్ తమ ఉద్యోగులు నేర్చుకోవడానికి ఎదగడానికి అంతులేని అవకాశాలను సృష్టించేందుకు కంపెనీ చూపుతున్న అచంచలమైన నిబద్ధతకు అని హెచ్ఆర్ జైకృష్ణా తెలిపారు. ముంబైలో జరిగిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో ఈ అవార్డును నరసింహులు నాయుడు చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్, ఏఆర్ఈ అండ్ ఎం. రామమూర్తి బిజినెస్ హెచ్ఆర్ హెడ్ తదితరులు అందుకున్నారు.

